Email:prajamantalu@gmail.com
www.prajamantalu.com

# ప్రజా మంటలు

తెలంగాణ జాతీయ దినపత్రిక

సంపుటి : 4 సంచిక : 102
పేజీలు - 8 వెల- రూ 5:00
ఎడిటర్ : సిహెచ్.వి. ప్రభాకర్ రావు

మంగళవారం 03, అక్టోబర్-2023

Published From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak,Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla,Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri

## పేదలకు నెరవేరిన సొంతింటి కల



2లో..

## ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ గెలుపును ఆపలేరు



సోలిపేట రామంగారెడ్డి విగ్రహాన్ని ఆవిష్కరించిన మంత్రి హరీశ్‌రావు

సిద్దిపేట,అక్టోబర్2 : తెలంగాణలో ప్రతిపక్ష పార్టీలు ఎన్ని ట్రిక్కులు చేసినా హ్యాట్రిక్ ముఖ్యమంత్రి కేసీఆరే అని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణలో బీజేపీ లేచేది లేదు.. కాంగ్రెస్ గెలిచేది లేదు అని మంత్రి తేల్చిచెప్పారు. దుబ్బాక పట్టణంలో డబుల్ బెడ్రూమ్ ఇండ్ల వద్ద స్వర్గీయ ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి విగ్రహాన్ని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డితో కలిసి మంత్రి హరీశ్‌రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. రామలింగారెడ్డి విగ్రహాన్ని తన చేతుల మీదుగా ఆవిష్కరిస్తానని ఊహించలేదు. ఇలా జరుగుతుందని అనుకోలేదన్నారు. రామలింగారెడ్డి అంటే వైవిధ్యాల సమ్మేళనం అ ని పేర్కొన్నారు. గన్నుతో, పెన్నుతో పోరాటం చేసిన వ్యక్తి ఆయన.. అందరి కంటే భిన్నంగా ఉండేవారని మంత్రి గుర్తు చేశారు. రా మలింగారెడ్డి ఆత్మ శాంతి చేకూరాలంటే దుబ్బాక గడ్డమీద గులాబీ జెండా ఎగరాలన్నారు. ఉద్యమ స్ఫూర్తితో కేసీఆర్ నాయకత్వంలో తె లంగాణ ఉద్యమంలో జోడెడ్లుగా రామలింగారెడ్డి తాను కలిసి పని చేశాం. మానుకోట, మనోహరాబాద్ రైల్వే రోకో, హైదరాబాద్ ఇందిరా పార్కు వద్ద ధర్నా, రాస్తారోకో, నిరసనలు, 48 గంటలు నిద్రాహారాలు మానుకుని చేసిన జ్ఞాపకాలను హరీశ్‌రావు గుర్తు చేసుకున్నారు. తన ఆరోగ్యం లెక్క చేయకుండా పని చేసి లింగన్న ప్రాణాలు కోల్పోయారు. మిగతా 2లో..

# అదాని చేతిలో బిజెపి స్టీరింగ్

- తలసరి ఆదాయంలో తెలంగాణ నెంబర్‌వన్‌స్థానంలో
- దేశానికి ధాన్యాగారంగా మారిన తెలంగాణ
- సిఎం కెసిఆర్ పాలనకు పట్టకడితే మరింత సంక్షేమం, అభివృద్ధి
- మలక్‌పేటకు టివి టవర్ పేరు బదులుకుగా ఐటి టవర్‌గా మారుస్తా : మంత్రి కెటిఆర్





హైదరాబాద్,అక్టోబర్2 : బీఆర్ఎస్ స్టీరింగ్ కేసీఆర్ చేతిలో ఉంది.. ఎంఐఎం స్టీరింగ్ అసదుద్దీన్ చేతిలో ఉంది.. బీజేపీ స్టీరింగ్ మాత్రం అదానీ చేతిలో ఉందని మంత్రి కేటీఆర్ విమర్శించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో తలసరి ఆదాయం సహా పలు అంశాల్లో దేశంలోనే తెలంగాణ నంబర్ వన్‌గా నిలిచిందన్నారు. ధాన్యం ఉత్పత్తిలో పంజాబ్, హర్యానాను అధిగమించామని చెప్పారు. దేశానికి తెలంగాణ ధాన్యాగారంగా మారిందన్నారు. హైదరాబాద్ మలక్‌పేటలో ఐటెక్ న్యూక్లియస్ ఐటీ టవర్ నిర్మాణానికి మంత్రి కేటీఆర్ భూమిపూజ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ నాయకత్వంలో స్వల్ప కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును పూర్తిచేశామన్నారు. ఈ ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వం ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. హైదరాబాద్ అభివృద్ధి దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. హైదరాబాద్‌లో అన్ని ప్రాంతాలకు మెట్రో విస్తరిస్తామని చెప్పారు. ఓల్డ్ సిటీకి మెట్రో తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని చెప్పారు. మూసీ ఆధునీకరణ పనులను త్వతరలో పూర్తిచేస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. హైదరాబాద్‌లో గతంలో తరచూ కర్ఫ్యూ పరిస్థితులు ఉండేవన్నారు. సీఎం కేసీఆర్ పాలనలో తొమ్మిదేండ్లుగా రాష్ట్రం ప్రశాంతంగా ఉందన్నారు. చిన్నప్పుడు మలక్‌పేట్ అంటే టీవీ టవర్ అనేవాళ్లని, రాబోయే రోజుల్లో మలక్‌పేట అంటే ఐటీ టవర్ అంటారన్నారు. 44.20 ఎకరాల్లో ఐటీ టవర్‌ను నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని చెప్పారు. అయితే మొదటి విడతగా 10.35 ఎకరాల్లో రూ.1,032 కోట్ల వ్యయంతో 21 అంతస్తులతో 20 లక్షల చదరపు అడుగుల్లో ఐటెక్ న్యూక్లియస్ ఐటీ టవర్‌ను నిర్మిస్తున్నామని తెలిపారు. 36 నెలల్లోనే ఐటీ టవర్ నిర్మాణాన్ని పూర్తిచేస్తామని వెల్లడించారు. మైక్రోసాఫ్ట్, అడోబ్ వంటి పెద్దకంపెనీలు ఇక్కడకు తీసుకొస్తామని తెలిపారు. హైదరాబాద్‌లో ఐటీ రంగం దూసుకెళ్తున్నదని చెప్పారు.

## అబద్దాలలో మోడీని మించిన మరెవ్వరూ లేరు



రైతుల గురించి మోడీ మాట్లాతుంటే నవ్వొస్తోంది : జగదీశ్‌రెడ్డి

సూర్యాపేట,అక్టోబర్2 : అబద్ధాలు మాట్లాడటంలో ప్రధాని మోదీని మించినోడు లేరని మంత్రి జగదీశ్ రెడ్డి అన్నారు. రైతు రుణమాఫీ గురించి ప్రధాని మాట్లాడుతుంటే నవ్వొస్తుందని ఎద్దేవా చేశారు. గుజరాత్ రైతులు కూడా ఆయనను చూసి నవ్వుకుంటున్నారని చెప్పారు. సూర్యాపేటలో మంత్రి జగదీశ్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం రూ.35 వేల కోట్ల మిగతా 2లో..

## గ్రామాలను కడిగిన ముత్యంలా చేశాం

- రాష్ట్రాన్ని అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తున్న సిఎం కెసిఆర్
- మళ్లీ బిఆర్ఎస్‌కే పట్టకట్టాలి : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు



హన్మకొండ,అక్టోబర్2 : సత్యం, అహింస మార్గాన బ్రిటిష్ వారి నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన మహనీయుడు మోహన్ దాస్ కరంచంద్ గాంధీజీ అని పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా హన్మకొండ పబ్లిక్ గార్డెన్స్‌లో వారి విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అహింసా మార్గంలో ఏదైనా చేయగలం అని నిరూపించిన వ్యక్తిగా గాంధీజీ చరిత్రలో నిలిచిపోయారన్నారు. గాంధీ చూపిన అహింసా మార్గంలో స్వరాష్ట్రం సాధ్యం చేసి, వలసలు తగ్గించిన గొప్ప నేత సీఎం కేసీఆర్. దేశానికి గాంధీజీ స్వాతంత్ర్యం తెస్తే, మన రాష్ట్రానికి కేసీఆర్ స్వాతంత్ర్యాన్ని తెచ్చారని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా సీఎం కేసీఆర్ గ్రామాలను అభివృద్ధి చేస్తున్నారు. మిగతా 2లో..

## గాంధీజీ కలలుగన్న స్వరాజ్యాన్ని నిర్మిద్దాం సిఎం కెసిఆర్

హైదరాబాద్,అక్టోబర్2 : జాతిపిత మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి కేసీఆర్ నివాళులర్పించారు. దేశానికి గాంధీజీ చేసిన సేవలు, త్యాగాలను ముఖ్యమంత్రి కేసీఆర్ స్మరించుకున్నారు. దేశానికి గాంధీజీ అందిం చిన ఆశయాలు, సిద్ధాం తాలు, విజయాల స్ఫూర్తి.. తెలంగాణ రాష్ట్ర సాధాన, ప్రగతి ప్రస్థా నంలో ఇమిడి ఉంది. గాంధీజీ కలలు గన్న గ్రామ స్వరాజ్యానికి తెలంగాణ పల్లెలు ప్రతి రూపాలుగా నిలిచా యని ముఖ్యమంత్రి అన్నారు.



## స్పౌజ్ బదిలీలపై ఉపాధ్యాయులు పోరుబాట

- విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ ముందు మౌనదీక్ష వివరాలు 2లో..

## పసుపు రైతుల కోసం మేం ఎంతవరకైనా వెళ్తాం

- మన రైతుల శ్రేయస్సు మా మొదటి ప్రాధాన్యత
- అర్వింద్ ట్వీట్ కు ప్రధానమంత్రి మోదీ రీట్వీట్
- పసుపు బోర్డు ప్రకటనతో రైతుల సంబురాలు

వివరాలు 2లో..

## కొచ్చిలో ఘోరం..ఇద్దరు డాక్టర్లు మృతి

మృతులు డాక్టర్ అద్వైత్ 29, అజ్మల్29గా గుర్తింపు

వివరాలు 2లో..

## ప్రజానాడి





## దమ్ముంటే కోమటిరెడ్డి సూర్యాపేటలో పోటీ చేయాలి

- కరెంట్ తీగలు పట్టుకుంటే ఉందో లేదో తెలుస్తుంది
- మాది బరాబర్ కుటుంబ పాలనే
- తెలంగాణ యావత్తూ కెసిఆర్ కుటుంబమే
- మాది గాంధీ వారసత్వం..మోడీది గాడ్సే వారసత్వం
- సూర్యాపేట ఐటి టవర్స్ ప్రారంభంలో మంత్రి కెటిఆర్

సూర్యాపేట,అక్టోబర్2 : కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి దమ్ముంటే సూర్యాపేటలో పోటీ చేయాలని మంత్రి కెటిఆర్ సవాల్ విసిరారు. ఎవరికి డిపాజిట్ రాదో తెలుస్తుందని కోమటిరెడ్డి వెం కట్ రెడ్డికి సవాల్ చేస్తున్నాని అన్నారు. ఎంత మంది వచ్చినా సరే.. బస్సులు మావే.. ఖర్చులు మావే.. ఏం టైమ్‌కు మిగతా 2లో..



## కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా

- గ్యారెంటీ పథకాలతో బిఆర్ఎస్‌లో వణుకు
- ఉచిత బియ్యం..ఉచిత సిలిండర్లకు సిద్ధంగా బిఆర్ఎస్
- త్వరలోనే మేనిఫెస్టో ప్రకటిస్తాం : రేవంత్ రెడ్డి



2లో..

## అనుమానిత టెర్రిస్టుల అరెస్టు

న్యూఢిల్లీ,అక్టోబర్2 : అనుమానిత ఐసిస్ టెర్రరిస్ట్‌తో పాటు మరో ఇద్దరు అనుమానిత ఉగ్రవాదులను ఢిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు సోమ వారం అరెస్ట్ చేశారు. ఎన్ఐఏ మోస్ట్ వాంటెడ్ జాబితాలో ఉన్న ఐసిస్ టెర్రరిస్ట్ మహ్మద్ షాన వాజ్ అలియాస్ షఫీ ఉజ్మాను పట్టిచ్చిన వారికి రూ 3 లక్షల రివార్డు ప్రకటించారు. ఐసిస్ మాడ్యూల్‌పై సమాచారం అందడం తో ఉగ్రవాద అనుమానితులను అరెస్ట్ చేశారు. ఢిల్లీ సహా ఉత్తరా దిలో ఉగ్రదాడులకు వీరు ప్రణాళికలు రూపొందిం చినట్లు భావి స్తున్నారు. వృత్తిరీత్యా ఇంజనీర్ అయిన షానవాజ్ కోసం పుణే ఐసిస్ మాడ్యుల్ కేసులో గాలిస్తున్నారు. ఢిల్లీకి చెందిన షానవాజ్ పుణేలో పోలీస్ కస్టడీ నుంచి తప్పించుకు న్నాడు. షానవాజ్ సహా ముగ్గురు ఉగ్రవాద అనుమానితులను ప్రస్తుతం ప్రశ్నిస్తున్నారు. ఐఈడీలను తయారుచేయడంలో వాడే లిక్విడ్ కెమికల్ సహా వారి నుంచి పలు సామాగ్రిని స్వాధీనం చేసుకున్నారు.



# సూర్యాపేటలో ఐటిహబ్‌ను ప్రారంభించిన మంత్రి కెటిఆర్



సూర్యాపేట,అక్టోబర్2 : సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఐటీ హబ్‌ను రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్ రెడ్డితో కలిసి రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రారం భించారు. ఈ సందర్భంగా ఐటీ కంపెనీల ప్రతినిధులతో, ఉద్యోగాలు పొందిన యువతతో మంత్రులు కేటీఆర్, జగదీశ్ రెడ్డి ముచ్చటించారు. ఐటీ హబ్‌లో గాంధీజీ చిత్రపటానికి కేటీఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, జడ్పీ చైర్మన్‌లు, ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# గాంధీజీ అందరికీ ఆదర్శప్రాయుడు : చిరుమర్తి లింగయ్య



నల్లగొండ,అక్టోబర్2 : గాంధీజీ అడుగుజాడల్లో మనమంతా నడవటమే మనం ఆయనకిచ్చే ఘనమైన నివాళి అని నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. సోమవారం నకిరేకల్ పట్టణంలో గాంధీ జయంతి సందర్భంగా గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అహింసా మార్గంతోనే స్వాతంత్ర్యం తీసుకువచ్చిన గొప్ప వ్యక్తి గాంధీజీ. కుల, మతవర్గ విభేదాలు లేకుండా అందరూ కలిసిమెలిసి ఉండాలన్నదే ఆయన అభిమతం అన్నారు. హిందూ, ముస్లింల ఐక్యత కోసం ఎంతో కషి చేశారని చెప్పారు. బ్రిటిషర్స్‌కు వ్యతిరేకంగా స్వాతంత్ర్యోద్యమంలో ఆయన చేసిన పోరాటం మరువలేనిదన్నారు. నేటి యువతరం గాంధీజీ అడుగుజాడలలో నడవాల ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

# సిఎం కెసిఆర్ కృషితోనే పేదలకు నెరవేరిన సొంతంటి కల

**డబుల్ బెడ్‌రూం ఇండ్ల పంపిణీలో మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్**



సంగారెడ్డి,అక్టోబర్2 : పేదల సొంత ఇంటి కలను నిజం చేసిన ఘన చరిత్ర బీఆర్ఎస్ ప్రభుత్వానిదని సంక్షేమ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సోమవారం కొల్లూరులో 6,067 మంది లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీని ప్రారంభించి మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనల నుంచి పురుడు పోసుకుందే డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణ కార్యక్రమం అన్నారు. అన్ని సౌకర్యాలతో కూడిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి పేదలకు ఉచితంగా అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ అని స్పష్టం చేశారు. దేశంలో ఎక్కడైనా ఉచితంగా పేదలకు అన్ని సౌకర్యాలతో కూడిన ఇల్లు ఉచితంగా ఇస్తున్నారా? ఉచితంగా ఇండ్లు నిర్మించి ఇస్తున్నట్లు నిరూపిస్తే వెంటనే నా పదవికి రాజీనామా చేస్తానని ప్రతి పక్షాలకు సవాల్ విసిరారు. ఇల్లు లేని పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేయడం కోసం లక్ష ఇండ్లు నిర్మించాం. అవసరమైతే మరో లక్ష ఇండ్లను నిర్మిస్తాం. ఎవరు కూడా ఆందోళ చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రాణం తీసిన 'రీల్స్'



న్యూఢిల్లీ,అక్టోబర్2 : ప్రస్తుతం ఇంటర్నెట్ వినియోగం బాగా పెరిగిపోయింది. అందరి చేతుల్లోనూ స్మార్ట్ ఫోన్లు ఉంటున్నాయి. ఈ క్రమంలో చాలా మంది 'రీల్స్' చేస్తూ గుర్తింపు కోసం తాపత్రయపడుతున్నారు. ప్రత్యేకంగా వీడియోలు రూపొందించి సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. ఇలా వీడియోలు పోస్టు చేస్తూ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్స్‌గా గుర్తింపు పొంది రాత్రికి రాత్రే స్టార్‌డమ్ సంపాదించుకుంటున్నారు. ఈ క్రమంలో సాహసాలకు కూడా వెనకాడట్లేదు. రీల్స్ పిచ్చితో ప్రాణాలమీదకు తెచ్చుకుంటున్నారు. తాజాగా ఓ యువకుడు కూడా అలానే రీల్స్ పిచ్చితో ప్రాణాలు కోల్పోయాడు. ఉత్తరప్రదేశ్‌బబారబంకి ప్రాంతానికి చెందిన ఫర్మాన్ అనే 14 ఏళ్ల యువకుడు ఇన్‌స్టా రీల్స్ కోసం పెద్ద సాహసమే చేశాడు. ఏకంగా రైలు వచ్చే సమయంలో దాని ముందు పట్టాల వద్ద రీల్స్ చేస్తున్నాడు. ఈ క్రమంలో ఆ రైలు యువకుడిని ఢీ కొట్టింది. దీంతో ఫర్మాన్ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటన జహన్‌గీరాబాద్ పోలీసు స్టేషన్ పరిదిలో చోటు చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కాగా, షాకింగ్ ఘటనకు సంబంధించిన వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

# కొచ్చిలో ఘోరం..ఇద్దరు డాక్టర్లు మృతి

**మృతులు డాక్టర్ అద్వైత్ 29, అజ్మల్29గా గుర్తింపు**

తిరువనంతపురం,అక్టోబర్2 : కేరళలోని కొచ్చిలో రాత్రి ఘోరం జరిగింది. గూగుల్ మ్యాప్ ఆధారంగా వెళ్తున్న ఓ కారు పెరియార్ నదిలోకి వెళ్లింది. దీంతో కారు నీట మునిగింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ఇద్దరు డాక్టర్లు మృతి చెందారు. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్న పోలీసులు.. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం సమీప ఆస్పత్రికి తరలించారు. మృతులను డాక్టర్ అద్వైత్(29), అజ్మల్(29) గా గుర్తించారు. వీరిద్దరూ ఓ ప్రయివేటు ఆస్పత్రిలో పని చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ముగ్గరిని స్థానికులు రక్షించినట్లు పేర్కొన్నారు. భారీ వర్షం కారణంగా కారులో ప్రయాణిస్తున్న వారికి రహదారి సరిగా కనిపించకపోవడం, గూగుల్ మ్యాప్ పక్కదోవ పట్టించడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు. లెఫ్ట్ టర్న్ తీసుకోవాలని గూగుల్ మ్యాప్ సూచించడంతో.. కారు అటుగా వెళ్లడంతో నదిలో మునిగినట్లు పోలీసులు తెలిపారు. దీంతో కారు నీట మునిగి ప్రమాదానికి గురైందని పోలీసులు పేర్కొన్నారు.

# బీహార్‌లో కులాల సర్వే నివేదిక విడుదల

పాట్నా,అక్టోబర్2 : బీహార్‌లో నిర్వహించిన కులాల సర్వే నివేదికను సోమవారం విడుదల చేశారు. ఈ రిపోర్ట్ ప్రకారం ఆ రాష్ట్ర జనాభాలో 63 శాతం మంది ఇతర వెనుకబడిన వర్గాల ( ఓబీసీ)లకు చెందిన వారు. 16 శాతం మంది జనరల్ కేటగిరీకి చెందిన వారు. బీహర్ రాష్ట్ర జనాభా 13.1 కోట్లకుపైగా ఉంది. ఇందులో 36 శాతం అత్యంత వెనుకబడిన తరగతులు కాగా, 27.1 శాతం వెనుకబడిన తరగతులకు చెందిన వారు. 19.7 శాతం షెడ్యూల్డ్ కులాలు ( ఎస్సీ), 1.7 శాతం షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) వారు ఉన్నారు. మిగిలిన సాధారణ జనాభా 15.5 శాతం. కాగా, బీహార్‌లో నిర్వహించిన కుల ఆధారిత సర్వే ప్రకారం ఆ రాష్ట్ర జనాభాలో దాదాపు మూడింట రెండొంతుల మంది అంటే సుమారు 63.1 శాతం ఓబీసీలు ఉన్నారు. అలాగే ఓబీసీ వర్గాల్లో అత్యధికంగా 14.27 శాతం యాదవ వర్గం వారు ఉన్నారు. మొత్తంగా బీహార్ జనాభాలో ఎక్కువ శాతం ఓబీసీలు ఉన్నట్లు తేలింది. ఈ నేపథ్యంలో ప్రస్తుతం 27 శాతానికి పరిమితమైన ఓబీసీ కోటాను జనాభాకు అనుగుణంగా పెంచాలన్న డిమాండ్ కూడా వినిపిస్తున్నది. మరోవైపు గాంధీ జయంతి రోజున కుల సర్వే నివేదిక విడుదల పట్ల బీహార్ సీఎం నితీశ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి కుల సర్వే ఫలితాలను వివరిస్తామని తెలిపారు.

# బిఆర్ఎస్‌ది గాంధీ స్ఫూర్తి అయితే..బిజెపిది గాడ్సే స్ఫూర్తి

- గాంధీ ఆశయాలకు అనుగుణంగా కెసిఆర్ పాలన
- కాంగ్రెస్సులో నకిలీ గాంధీలు... పల్లా రాజేశ్వర్ రెడ్డి



హైదరాబాద్,అక్టోబర్2 : బీఆర్ఎస్ పార్టీది గాంధీ స్ఫూర్తి అయితే.. బీజేపీది గాడ్సే స్ఫూర్తి అని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, రైతుబంధు సమితి అధ్యక్షుడు పల్లా రాజేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ విప్ ఎంఎస్ ప్రభాకర్‌తో కలిసి పల్లా రాజేశ్వర్ రెడ్డి బీఆర్ఎస్ఎల్పీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. గాంధీ జయంతి సందర్భంగా ఆ మహనీయుడికి బీఆర్ఎస్ తరపున నివాళులర్పిస్తున్నట్లు ప్రకటించారు. గాంధీ ఆశయాలను కేసీఆర్ ప్రభుత్వం కచ్చితంగా ఆచరిస్తున్నదని తెలిపారు. గాంధీ సినిమాను దేశంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు రాష్ట్రంలో ప్రదర్శించి జాతిపిత గురించి మరింతగా తెలిసేలా చేశామన్నారు. నకిలీ గాంధీలు కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. నిన్న పీఎం మోదీ అబద్దాలు అలవోకగా మాట్లాడారని ధ్వజమెత్తారు. మోదీ లాంటి వ్యక్తి గల్లీ నాయకుడి స్థాయిలో వ్యవహరించారు. ప్రాజెక్టుల ద్వారా ఒక చుక్క నీరు పారలేదని మోదీ నిస్సిగ్గుగా మాట్లాడారు. ఇంత కన్నా అబద్ధం మరొకటి ఉంటుందా? అని ప్రశ్నించారు.మా ప్రాజెక్టుల నుంచి నీళ్లు రాకపోతే ఇన్ని లక్షల టన్నుల ధాన్యం ఎలా పండిందని మోదీని పల్లా రాజేశ్వర్ రెడ్డి నిలదీశారు. మోదీకి బీజేపీ నేతలు తప్పుడు స్క్రిప్ట్ రాసి ఇచ్చారు. కనీసం రేపు నిజామాబాద్‌లోనైనా స్క్రిప్ట్ సరి చేసి మాట్లాడాలని సూచించారు. రైతు ఆత్మహత్యలపై కేంద్ర మంత్రి తోమర్ ఓ మాట చెబితే ప్రధాని మరో మాట చెప్పారు.. ఆ మాటలు విని అందరూ నవ్వుకుంటున్నారు. ప్రధాని రేపైనా నిజాలు మాట్లాడాలి. మా రైతుబంధుకు మీ కిసాన్ సమ్మాన్ నిధికి పోలిక ఎక్కడ అని ప్రశ్నించారు. రైతు బంధు ద్వారా ఇప్పటికే మేము రూ. 75 వేల కోట్లు రైతుల అకౌంట్లలో జమ చేశాము. కేంద్రం జమ చేసింది రూ.10 వేల కోట్లు మాత్రమే అని ఎమ్మెల్సీ పల్లా పేర్కొన్నారు. బీజేపీ అంటే బిజినెస్ జనతా పార్టీ అని పల్లా రాజేశ్వర్ రెడ్డి ధ్వజమెత్తారు. పసుపు బోర్డుపై తొమ్మిదేళ్లుగా మొత్తుకుంటే ఇపుడు ఎన్నికల ముందు మోదీ ప్రకటన చేశారు. గిరిజన విశ్వవిద్యాలయాన్ని ఎపుడో ఇవ్వాల్సింది.. ఇప్పుడు ప్రకటించారు. గిరిజన విశ్వ విద్యాలయానికి కేసీఆర్ ప్రభుత్వం భూమి ఇవ్వలేదని మోదీ అబద్దాలు మాట్లాడారు. మోదీ మాట్లాడింది తప్పు అని ఆధారాలతో సహా నిరూపిస్తాం అని స్పష్టం చేశారు. గాడ్సే వారసులకు, నకిలీ గాంధీలకు తెలంగాణ ప్రజలు తప్పకుండా బుద్ధి చెబుతారు.. తెలంగాణ గాంధీ కేసీఆర్‌నే ప్రజలు నమ్ముతారని పల్లా రాజేశ్వర్ రెడ్డి స్పష్టం చేశారు. మళ్ళీ ప్రజల ఆశీర్వాదం కేసీఆర్‌కే ఉంటుందన్నారు. కాంగ్రెస్ హామీలను ప్రజలు నమ్మరు. కర్ణాటక మోడల్ ఫెయిల్ మోడల్. కాంగ్రెస్ పథకాలు ముందట పడవు. కాంగ్రెస్ ఏ పథకం అమలు చేసినా.. అది చివరి దాకా అమలు కాదని చరిత్ర చెబుతోంది. కర్ణాటక ప్రస్తుతం కరువుతో అల్లాడుతోంది అని ఎమ్మెల్సీ పేర్కొన్నారు.

# దమ్ముంటే కోమటిరెడ్డి సూర్యాపేటలో పోటీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)



పోయినా ఓకే. కరెంటు తీగలు పట్టుకుంటే తెలుస్తుంది. కరెంటు ఉందో లేదో అంటూ వ్యాఖ్యలు చేశారు. వారంటీ లేని గ్యారంటీలు కాంగ్రెస్ పార్టీవి. ఆరు దశబ్దాలు పాలించినా ఏమీ చేయకుండా మళ్లీ ఆరు గ్యారంటీలా అంటూ మండిపడ్డారు. సూర్యాపేటలో ఐటీ హబ్‌ను మంత్రి కేటీఆర్ ప్రారంభించిన సందర్భంలో కాంగ్రెస్, బీజేపీలపై మంత్రి కేటీఆర్ నిప్పులు చెరిగారు.మాట్లాడారు. ఓటుకు నోటు కేసులో దొరికి ఎమ్మెల్యే సీట్లు అమ్ముకునే వారి మాటలు నమ్మొద్దు. ప్రధాని మోడీ అన్నట్టుగానే మాది కుటుంబ పాలనే. అద్భుతాలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీది వారసత్వ రాజకీయమే. మాది మహాత్మాగాంధీ వారసత్వం.. మోడీదీ గాంధీని చంపిన గాడ్సే వారసత్వం. మంత్రి జగదీష్ రెడ్డి చేసిన సేవ, అభివద్ధికి 50 వేల మెజార్టీతో గెలిపించాలని కేటీఆర్ కోరారు. తొమ్మిదేళ్లలో సూర్యాపేటలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామని మంత్రి కెటిఆర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పాలనలో ఏనాడూ కరెంట్ సక్కగా ఇవ్వలేదని విమర్శించారు. ఐటీ హబ్‌లో మహాత్మ గాంధీ పుట్టినరోజు పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి కెటిఆర్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కెటిఆర్ ప్రసంగించారు. కాంగ్రెస్ ఎంపి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డికి దమ్ముంటే సూర్యాపేటలో పోటీ చేయాలని సవాల్ విసిరారు. కరెంట్, మంచినీళ్లు ఇవ్వని కాంగ్రెస్ ఇప్పుడు మాటలు చెబుతోందని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీకే వారంటీ లేదని, ఇప్పుడు ఎలా గ్యారంటీలు ఇస్తుందని దుయ్యబట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు రూ.200 పెన్షన్ ఇవ్వనోళ్లు ఇప్పుడు నాలుగు వేల పెన్షన్ ఇస్తా అంటే ఎలా నమ్మాలి అని ఎద్దేవా చేశారు. టిపిసిసి ప్రెసిడెంట్ రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిన దొంగ అని ధ్వజమెత్తారు. ఎంఎల్ఏ టిక్కెట్లు అమ్ముకుంటున్నోడు రేపు రాష్టాన్ని అమ్మరా? అని నిలదీశారు. మాది గాంధీ వారసత్వం.. బిజెపిది గాడ్సే వారసత్వం అని విమర్శలు గుప్పించారు. ప్రధాని పాలమూరుకు వచ్చి నోటికొచ్చినట్లు మాట్లాడారని కేటీఆర్ ధ్వజమెత్తారు. మాట్లాడితే చేతగాని మాటలు. కేసీఆర్‌ది కుటుంబ పాలన అని అంటున్నాడు. బరాబర్ కుటుంబ పాలనే అందులో అనుమానమే లేదు. ఎందుకంటే.. కేసీఆర్ 4 కోట్ల మందికి కుటుంబ పెద్ద. 70 లక్షల మంది రైతులకు, వారి కుటుంబాలకు రైతుబంధు ఇచ్చి ఆదుకుంటున్నాడు. 5 లక్షల మంది దివ్యాంగులకు నెలకు రూ. 4 వేలు పెన్షన్లు ఇచ్చి ఆసరాగా నిలబడి ఊతకర్ర అయ్యారు. 13 లక్షల మంది ఆడపిల్లలకు కళ్యాణలక్ష్మి కింద లక్షా నూట పదహారు ఇచ్చి మేనమామ అయ్యారు. కేసీఆర్ కిట్ ఇచ్చి అన్నగా నిలబడ్డాడు. దళితబంధు ఇచ్చి దళితులను ఆదుకుంటున్నారు. ఇన్ని రకాలుగా అండగా నిలబడ్డ కేసీఆర్‌ది కుటుంబ పాలనే. 4 కోట్ల మంది తెలంగాణ ప్రజలది వసుదైక కుటుంబం. ఈ కుటుంబానికి కేసీఆర్‌నే పెద్ద. ఇందులో నాకెలాంటి అనుమానం లేదు అని కేటీఆర్ తేల్చిచెప్పారు. రాణి రుద్రమ్మ రాజసంతో వెలిగిన కాకతీయుల వారసత్వం మాది. మాకున్నది తెలంగాణ తెగువ.. తెలంగాణ పౌరుషం. రాణి రుద్రమ్మ వారసత్వం కాబట్టే.. గొలుసుకట్టు చెరువులు అభివృద్ధి చేసుకున్నాం. గొప్ప గొప్ప ఆలయాలు.. యాదాద్రి వంటి ఆలయాలను కట్టుకున్నాం. ఆనాడు కాకతీయులు చేసిన పనిని ఈనాడు మళ్లీ కేసీఆర్ చేస్తున్నారు. ఆదివాసీ యోధుడు కుమ్రం భీం వారసత్వం మాది. అందుకే ఆనాడు కుమ్రం భీం జల్ జంగల్ జమీన్ అంటే.. ఈ రోజు అదే జల్ జంగల్ జమీన్ నినాదాన్ని అమలు చేస్తున్న ప్రభుత్వం కేసీఆర్‌ది. పక్కా మాది కుమ్రం భీం వారసత్వమే. బహుజన వీరుడు సర్వాయి పాపన్న వారసత్వం మాది. బడుగు వర్గాలకు బలమిచ్చేలాగా, చేతి, కుల వృత్తులకు కొత్త ఊపిరినిచ్చిన ప్రభుత్వం ఇది. దళిత జాతి వైతాళికుడు భాగ్యరెడ్డి వర్మ వారసత్వం మాది. గురుకుల విప్లవంతో అణగారిన బిడ్డల్లో అక్షర వెలుగులు నింపుతున్న ప్రభుత్వం మాది. వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు పెట్టి అద్భుతాలు చేస్తున్న ప్రభుత్వం మాది. ఉద్యమాల్లో అసువులుబాసిన అమరుల ఆశయాల వారసత్వం మాది. శ్రీకాంతాచారి ఆశయాల వారసత్వం మాది. నీళ్లు, నిధులు, నియామకాలు అనే నినాదాన్ని ఇవాళ విధానంగా మార్చుకొని, సమర్థవంతంగా అమలు చేస్తున్న రాజకీయ వారసత్వం మాది. నా తెలంగాణ తల్లి కంజాత వల్లి అని చెప్పిన దాశరథి, కాళోజీల సాంస్కృతిక వారసత్వం మాది. తల్లి తెలంగాణకు జన్మనిచ్చి, అస్థిత్వాన్ని ఆకాశమంత ఎత్తుకు నిలబెట్టిన తనయుడి ప్రభుత్వం, వారసత్వం, కేసీఆర్ నాయకత్వం మా సొంతం అని కేటీఆర్ ఉద్ఘాటించారు. మా మీద మాట్లాడే మోదీది ఏ వారసత్వం అని కేటీఆర్ ప్రశ్నించారు.

(మొదటిపేజీ తరువాయి)

# ఎన్ని కుట్రలు చేసినా బిఆర్ఎస్ గెలుపును ఆపలేరు

రామలింగారెడ్డి శంకుస్థాపన చేసిన పనులకే బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రిబ్బన్ కట్ చేస్తున్నారని మంత్రి హరీశ్‌రావు తెలిపారు. బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ గెలిచాక మూడేళ్లలో చేసిందేమీ లేదు. కానీ, చీరలు, సారెలు ఇస్తుండట. బీజేపీ రఘునందన్ రావు మాయ మాటలు నమ్మి సోలిపేట సుజాత అక్కకు అన్యాయం చేశారు. రఘునందన్ అరచేతిలో వైకుంఠం చూపితే దుబ్బాక ప్రజలుగా నమ్మి మోసపోయాం. ఈ ఎన్నికల్లో మాయ మాటలు నమ్మి మోసపోవద్దు. సోలిపేట కుటుంబానికి అండగా ఉంటా.. రాజకీయంగా నిలబెడతానని మంత్రి హరీశ్ రావు స్పష్టం చేశారు.

## అబద్దాలలో మోడీని మించిన మరెవ్వరూ లేరు

రుణమాఫీ చేసిందని, ప్రధాని సొంతరాష్ట్రం గుజరాత్‌లో 35 రూపాయలు కూడా మాఫీ చేయలేదని విమర్శించారు. రైతు బంధు కింద రైతన్నలకు ఏడాదికి రూ.75 వేల కోట్లు ఇస్తున్నామని, గుజరాత్‌లో 10 రూపాయలైనా ఇస్తున్నారా అని ప్రశ్నించారు. ప్రధాని మోదీ రాష్ట్రాల అభివృద్ధిని అడ్డుకుంటున్నారనడానికి యాదాద్రి పవర్ ప్లాంటే నిదర్శనమన్నారు. ఇప్పటి వరకు ప్లాంటుకు అనుమతులు ఇవ్వలేదని విమర్శించారు. గుజరాత్‌లో, భారత్‌తో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని చెప్పారు. కరెంటు లేక పొలాలు ఎండిపోతున్నాయని చెప్పే కాంగ్రెస్ నాయకులు ఒక్కసారి విద్యుత్ వైర్ పట్టుకుంటే తెలుస్తుందని వెల్లడించారు. 24 గంటల విద్యుత్ గురించి మాట్లాడే హస్తం పార్టీ నేతలు.. ఏ క్షణమైనా కరెంటు తీగలు పట్టుకోవచ్చన్నారు. కాగా, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దార్శనికతతోనే ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఐటీ హబ్స్, అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందని తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని 12కు పన్నెండు ఎమ్మెల్యే స్థానాలను మరోసారి బీఆర్ఎస్ పార్టీయే గెలుస్తుందని స్పష్టం చేశారు.

## గ్రామాలను కడిగిన ముత్యంలా చేశాం

ప్రతి గ్రామాన్ని కడిగిన ముత్యంలా తయారు చేశాం. మన గ్రామాలను దేశానికి ఆదర్శంగా తీర్చిదిద్దామని చెప్పారు. స్వచ్ఛ భారత్‌లో మన రాష్ట్రమే నంబర్ వన్‌గా నిలిచామన్నారు. ఇవే గాక రైతులకు నూతన రెవెన్యూ చట్టం, రైతు బంధు,రైతుబీమా లాంటి పథకాలతో రైతుల కష్టాలు తీరుస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, కూడా చైర్మెన్ సంగంరెడ్డి సుందర్ రాజ్ యాదవ్, వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు ప్రావీణ్య, సిక్తా పట్నాయక్, అధికారులు, ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా

**మేనిఫెస్టో ప్రకటిస్తాం : రేవంత్ రెడ్డి**

హైదరాబాద్,అక్టోబర్2 : కాంగ్రెస్ జోరు ఆపడం ఎవరి తరం కాదని టిపిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. గాంధీభవన్ లో సోమవారం రేవంత్ రెడ్డి మీడియాతో మాట్లడుతూ.. కాంగ్రెస్ అధికారంలోకి రావడం పక్కా అని అన్నారు. బిఆర్ఎస్ పని అయిపోయింది.. ఆ పార్టీని ఎవరూ నమ్మే పరిస్థతి లేదని ఆయన చెప్పారు. ఓటమి భయంతో రైతులకు పింఛన్, ప్రజలకు ఉచిత సిలిండర్లు, సన్న బియ్యం ఇచ్చేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు సిద్ధమయ్యారని తెలిపారు.బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుంచి కొంతమంది ముఖ్య నేతలు కాంగ్రెస్ లోకి వచ్చేందుకు సిద్ధంగా ఉన్నారని రేవంత్ పేర్కొన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ ఓటమి ఖామని, ఆ పార్టీకి 25 సీట్లు కూడా వచ్చే పరిస్థితి లేదని తెలిపారు. సర్వేల్లో ఓసిల కంటే బిసిలకు 2 శాతం తక్కువ ఉన్నా బిసిలకే టికెట్లు ఇస్తామని చెప్పారు. బిసిలకు బిఆర్ఎస్ ఇచ్చిన సీట్ల కంటే ఎక్కువే ఇస్తామని మరోసారి రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో సార్వత్రిక ఎన్నికలు సమిపిస్తున్న కొద్దీ అధికార బీఆర్ఎస్, ప్రతిపక్ష బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. ఒకేసారి 115 మంది అభ్యర్థులను ప్రకటించి గులాబీ బాస్, సీఎం కేసీఆర్ ముందుంటే.. ఒక్క అభ్యర్థులను పక్కనెట్టి మిని మేనిఫెస్టో, గ్యారంటీ స్కీములను ప్రకటించి జనాల్లోకి దూసుకెళ్తోంది కాంగ్రెస్. ఇక బీజేపీ అయితే.. కేంద్రం నుంచి కమలనాథులను తీసుకొచ్చి మరీ రాష్ట్రంపై వరాల జల్లు కురిపించే యత్నం చేస్తూ వస్తోంది. దీంతో.. అధికార పార్టీకి దిక్కుతోచని పరిస్థితి అయ్యింది. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీముల ప్రకటన తర్వాత బిఆర్ఎస్ అడ్రస్ కనిపించకుండా పోయిందని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పార్టీని 25 సీట్లు దాటనివ్వం. ఈ నెలలో కాంగ్రెస్ మేనిఫెస్టో ఉంటుంది. మేనిఫెస్టోలో మరిన్ని ఆయుధాలు బయటపెడతాం. పదేళ్లు అధికారంలో ఉన్నవాళ్ళు మళ్ళీ మేనిఫెస్టో అనడం ఏంటని ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఏం చెప్పినా ప్రజలు నమ్మేందుకు సిద్ధంగా లేరు. చేరికలు కంటిన్యూగా కొనసాగుతాయి. కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి రాకుండా అడ్డుకోవడం ఎవరితరం కాదు. అధికారం కోల్పోతామని కేటీఆర్, హరీష్ రావు భయపడి మాట్లాడుతున్నారు. కాంగ్రెస్ అభ్యర్థుల పేర్లు రెడీ అయ్యాయి.. ఏఐసీసీ ఆమోదం తెలపగానే ప్రకటిస్తాం. కేసీఆర్ మానస పత్రికల్లో రోజూ నా వార్తలు వేస్తున్నారు. దాన్ని బట్టి నన్ను వాళ్ళు ఎంత సీరియస్‌గా తీసుకుంటున్నారో అర్థం చేసుకోవచ్చని రేవంత్ అన్నారు. కాంగ్రెస్‌లో బీసీ ఆశావాహుల కోసం పీసీసీ చీఫ్‌గా నేను కొట్లాడుతాను. సర్వే లో ఓసి, బీసీకి సమాన రిజల్ట్ వస్తే బీసీకే టిక్కెట్ ఇస్తాం. తమకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని బీసీలు అడగడంలో తప్పులేదు. బీఆర్ఎస్ బీసీలకు ఇచ్చిన సీట్ల కంటే మేం ఎక్కువ ఇస్తాం' అని రేవంత్ రెడ్డి ప్రకటనే చేశారు. ప్పటికే ఆరు గ్యారెంటీ స్కీములు, వర్గాల వారిగా డిక్లరేషన్లు, మిని మేనిఫెస్టో ప్రకటించిన కాంగ్రెస్.. త్వరలోనే మరో అదిరిపోయే మేనిఫెస్టోతో రాబోతోందని రేవంత్ స్పష్టం చేశారు. ఇంకా అసలు సిసలైన సినిమా ముందున్నది అనే రేవంత్ చెప్పారు. ఇప్పటి వరకూ ఒకలెక్క.. ఇకపై ఒక లెక్క అంటూ బీఆర్ఎస్‌కు అవాక్కయ్యేలా మేనిఫెస్టో, చేరికలు, టికెట్లు, సీట్ల గురించి రేవంత్ ప్రకటనలు చేశారు. కాంగ్రెస్ గ్యారెంటీ స్కీములతోనే లాక్కోలేక.. పీక్కోలేక.. తర్జన భర్జన పడుతున్న బీఆర్ఎస్.. పథకాలు ప్రకటిస్తుందని మండిపడ్డారు.

# పసుపు రైతుల కోసం మేం ఎంతవరకైనా వెళ్తాం

హైదరాబాద్,అక్టోబర్2 : పాలమూరు ప్రజాగర్జన సభలో ప్రధాని మోదీ పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఎట్టకేలకు జాతీయ పసుపు బోర్డు ప్రకటనతో పసుపు రైతుల కల నెరవేరినట్లయింది. దశాబ్దాలుగా పసుపు రైతులు చేస్తున్న పోరాటానికి శుభం కార్డు పడింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపీ ధర్మపురి అర్వింద్.. సోషల్ మీడియా ఎక్స్ (ట్విటర్) వేదికగా ట్వీట్ చేశారు. అర్వింద్ ట్వీట్‌ను ప్రధానమంత్రి మోదీ రీట్వీట్ చేశారు. పాలమూరు ప్రజాగర్జన సభలో ప్రధాన మంత్రి మోదీ .. పసుపు బోర్డు, గిరిజన యూనివర్సిటీకి గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వరాలు కురిపించారు. ఎట్టకేలకు జాతీయ పసుపు బోర్డు ప్రకటనతో పసుపు రైతుల కల నెరవేరినట్లయింది. దశాబ్దాలుగా పసుపు రైతులు చేస్తున్న పోరాటానికి శుభం కార్డు పడింది. ఈ నేపథ్యంలో ప్రధాన మంత్రికి కృతజ్ఞతలు తెలుపుతూ ఎంపీ ధర్మపురి అర్వింద్ .. సోషల్ మీడియా ఎక్స్ (ట్విటర్) వేదికగా ట్వీట్ చేశారు. అర్వింద్ ట్వీట్‌ను మోదీ రీట్వీట్ చేశారు. 'మన రైతుల శ్రేయస్సు, సౌభాగ్యాలే ఎల్లప్పుడూ మా మొదటి ప్రాధాన్యత రీట్వీట్ చేశారు.

# స్పౌజ్ బదిలీలపై ఉపాధ్యాయులు పోరుబాట

**విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ ముందు మౌనదీక్ష**

హైదరాబాద్,అక్టోబర్2 : జీవో నెంబర్ 317 స్పౌజ్ బదిలీల విషయంలో ఉపాధ్యాయులు మరోసారి పోరుబాట పట్టారు. గాంధీ జయంతి సందర్భంగా.. ఓవైపు కొందరు ఉపాధ్యాయులు పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ ముందు మౌనదీక్షకు పూనారు.. మరోవైపు ఉద్యోగ ఉపాధ్యాయ ఐకాస హైదరాబాద్‌లో శాంతియుత ర్యాలీకి పిలుపునిచ్చింది. ఒక్కసారిగా ఉపాధ్యాయ దంపతులు వారి పిల్లలతో ర్యాలీగా రావడంతో.. పోలీసులు వెంటనే అక్కడి నుంచి పంపించేందుకు ప్రయత్నించడంతో.. ఉపాధ్యాయ దంపతులు ఆందోళనకు దిగారు. పోలీసులు వీరిని బలవంతంగా అరెస్ట్ చేయడంతో ఉద్రిక్త వాతావరణం నెలకొంది. చాలామంది చిన్నారులు ఏడుస్తూ కనిపించారు. భార్యాభర్తలు ఒకే చోట పనిచేసేలా బదిలీలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. ఉపాధ్యాయ దంపతులు చేపట్టిన పాఠశాల విద్యాశాఖ కమిషనర్ కార్యాలయ ముట్టడి రణరంగంగా మారింది. లక్డీకాపూల్‌లోని పాఠశాల విద్యాశాఖ కమిషనర్ ఆఫీస్ ముందు మౌన దీక్షకు ఉపాధ్యాయ స్పౌస్ ఫోరమ్ పిలుపునిచ్చింది. ఉపాధ్యాయ దంపతులు చాలా మంది ధర్నాకు హాజరయ్యారు. ఉపాధ్యాయ దంపతులు.. పిల్లలతో సహా కమిషనర్ కార్యాలయం రోడ్డుపై బైఠాయించారు. గాంధీ వేషధారణతో పిల్లలు.. గాంధీ, ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలు చేతపట్టుకొని.. రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. భారీగా ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడటంతో పాటు.. పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. ఫలితంగా ఉపాధ్యాయ దంపతులను పోలీసులు బలవంతంగా అరెస్టు చేశారు. ఈ క్రమంలో చిన్నారులపై సైతం పోలీసులు దారుణంగా ప్రవర్తించడంతో.. పిల్లలు, వారి తల్లిదండ్రులు విలపించారు. మరోపక్క కొంతమంది పోలీసులు చిన్నారులను చేరదీసి.. వారి తల్లిదండ్రులను లాక్కుంటూ వాహనాలలోకి ఎక్కించారు. ఈ తోపులాటలో ఇరు వర్గాల మధ్య వాగ్వాదం జరగడంతో తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. 19 జిల్లాల్లో బదిలీలకు అనుమతించిన రాష్ట్ర ప్రభుత్వం.. మరో 13జిల్లాల్లో ఆపేయడం న్యాయమా అని ఉపాధ్యాయ దంపతులు ప్రశ్నించారు. వేర్వేరు చోట్ల విధులు నిర్వహించడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో తమ పిల్లలను సరిగా చూసుకోలేకపోతున్నామని ఉపాధ్యాయ దంపతులు వాపోయారు. జీవో నెం 317 ద్వారా ప్రభుత్వం తమకు తీవ్ర అన్యాయం చేసిందని ఆరోపించారు. సీఎం కేసీఆర్ తక్షణమే ఈ విషయంలో జోక్యం చేసుకొని తమ సమస్యల్ని పరిష్కరించాలని.. లేదంటే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని వారు హెచ్చరించారు. స్పౌస్ టీచర్ల బదిలీల విషయంలో రాష్ట్రంలో 19 జిల్లాలకే అమలు చేసి, మిగిలిన 13 జల్లాలను విస్మరించడం జరిగింది. ఈ 13 జిల్లాల స్పౌజ్ ఉపాధ్యాయులను కూడా కలపాలని గత ఇరవై నెలలుగా గాంధీ మార్గంలోనే శాంతియుతంగా మా బాధను వెల్లబుచ్చుకుంటున్నాం.

# స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించిన బీజేపీ నాయకులు



**జనగామ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** మహాత్మా గాంధీ జయంతి పురస్కరించుకొని జనగామ మండలంలోని షామీర్ పేట గ్రామంలో బీజేపీ మండల అధ్యక్షుడు బండారు తిరుపతి యాదవ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా తిరుపతి యాదవ్ మాట్లాడుతూ.... భారత ప్రధాని మోడీ ప్రవేశపెట్టిన స్వచ్ఛ్ భారత్ కార్యక్రమాన్ని దేశ ప్రజలు అందరూ ఆహ్వానిస్తున్నారని ప్రతి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడమే స్వచ్ఛ భారత్ లక్ష్యం అని, ప్రతి భారతీయుడు ఈ కార్యక్రమంలో స్వచ్ఛందంగా పాల్గొని పరిశుభ్రతను పాటించాలని కోరారు. బూత్ సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా బూత్ వెరిఫికేషన్ ఇంచార్జ్ లు మోడపల్లి సోమన్న, సుంకర్నేని కోటేశ్వర్లు విచ్చేసి బూత్ వెరిఫికేషన్ లు నిర్వహించారు. వారు మాట్లాడుతూ ప్రతి కార్యకర్త సైనికుల పని చేయాలని ఎప్పుడూ ఎన్నికలు వచ్చినా బిజెపి పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని రాష్ట్ర ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ఎప్ప టికప్పుడు ఎండగడుతూ 9 ఏళ్ల నరేంద్ర మోడీ పాలనను తెలంగాణ రాష్ట్రానికి మోడీ ఇచ్చిన సంక్షేమ పథకాలను బూత్ స్థాయిలో ప్రజలకు వివరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి మార్క ఉపేందర్ గౌడ్,సరికొండ విద్యా భాస్కర్ రెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ముంజాల శ్రీనివాస్ గౌడ్,మండల ప్రధాన కార్యదర్శి లద్దునూరి మహేష్ యాదవ్, రాజ నర్సింహారెడ్డి, మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు నారం కళ్యాణి, నామాల మహేం దర్, గువ్వ సత్యనారాయణ, మల్లిఖార్జున్, శీను, మారగోని వెంకట్, మాచర్ల సిద్దులు, బడికె మహేష్, వెంకటేశ్వర్లు, చండీ జీవన్, జిల్లాల కనకా రెడ్డి, బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ అధ్వర్యంలో గాంధీజీ, నల్ల నర్సింహులు జయంతి



**జనగామ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** సీపీఐ అధ్వర్యంలో తెలంగాణ రైతాంగ పోరాట యోధుడు నల్ల నరింహులు, మహాత్మా గాంధీజీ జయంతులను ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. తదుపరి సూర్యాపేట రోడ్ లోని నల్ల నరింహులు విగ్రహానికి సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి అది సాయన్న, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగళంపల్లి జనార్దన్ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య, యాకూబ్, కేమిది మల్లయ్య, గుగులొట్ సఖి పూల మాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. నిజాం పాలనకు వ్యతిరేకంగా భూస్వామ్య వ్యవస్థకు వ్యతిరేకంగా భూమి కోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ రైతాంగ పోరాటానికి నాయకత్వం వహించిన పోరాట యోధుడు నల్ల నరింహులు అని వారి పోరాట పటిమకు బ్రిటీష్ ప్రభుత్వం తెలంగాణ టైగర్ బిరుదు పొందిన అంతటి ప్రాముఖ్యత కలిగిన వారి చరిత్రను పాఠ్యాంశాలలో చేర్చి నేటి సమాజానికి యువతకు ఆదర్శం కావాలని అన్నారు. మహాత్మా గాంధీజీ అహింస పద్ధతుల్లో దేశ స్వాతంత్ర్య నడిపినయోదుడు గాంధీ అన్నారు. ఈ కార్యక్రమంలో చల్లోజు మల్లేశం, చామకుర యాకూబ్, నగేష్, కేమిడి మల్లయ్య, గుగులోతు సఖి, సుదర్శన్, ఎల్లయ్య వెంకటాద్రి పాల్గొన్నారు.

**నల్ల నర్సింహులు జయంతి:** చేనేత కార్మిక సంఘం పోప అధ్వర్యంలో నల్ల నర్సింలు జయంతి ఘనంగా నిర్వహించారు. నల్ల నర్సింలు విగ్రహానికి చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్దన్ వారి వారసత్వ మనుమడు డాక్టర్ శ్రీనివాస్, మచ్చ బాలనర్సయ్య, దోర్నాల వెంకటేశ్వర్లు పూల మాలలు వేసి ఘనంగా శ్రద్దాంజలి ఘటించారు. ఈ కార్యక్రమం లో చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి జనార్ధన్, దోర్నాల కుమార్, మంచ అశోక్, నల్ల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ (యంయల్) రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజాపై అక్రమ కేసులు ఎత్తివేయాలి

## ఐప్వా రాష్ట్ర కన్వీనర్ రజిత



**పాలకుర్తి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** సీపీఐ (యంయల్) లిబరేషన్ రాష్ట్ర కార్యదర్శి మామిండ్ల రమేష్ రాజాపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తి వేయాలని అఖిల భారత ప్రగతిశీల మహిళ సంఘం (ఐప్వా) రాష్ట్ర కన్వీనర్ అనంతోజు రజిత డిమాండ్ చేశారు. సోమవారం జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ రాజా, జిల్లా కార్యదర్శి మాన్యపు బుజేందర్ తో కలిసి మీడియాతో ఆమె మాట్లాడారు. నిత్యం ప్రభుత్వాన్ని ప్రజా సమస్యలను ప్రశ్నించినందునే సీపీఐ (యంయల్) లిబరేషన్ పై, నాయకులపై కక్ష్యసాధింపు చర్యలకు అధికార పార్టీ పాల్పడుతోందని విమర్శించారు. గత 15 ఏళ్లలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ప్రజా సమస్యలను విస్మరించారని, పలు మార్లు ఎన్నికలలో ఇచ్చిన హామీలు అమలు చేయలేదని తెలిపారు. నియోజకవర్గ కేంద్రంలో కనీసం ప్రభుత్వ జూనియర్ కాలేజి, డిగ్రీ కాలేజి ఏర్పాటు చేయకపోవడం వెనుక అంతర్యం ఏంటని ప్రశ్నించారు. 30 పడకల వైద్యశాలను 100 పడకల వైద్యశాలగా మార్చలేదని, పోస్ట్ మార్టం సౌకర్యాన్ని కల్పించలేదని తీవ్రంగా విమర్శించారు. గత ఆరేండ్లుగా పాలకుర్తి ప్రాంతంలో లిబరేషన్ పార్టీ ప్రజాస్వామిక పద్దతుల్లో రాజ్యాంగ బద్ధంగా పోరాడుతూ ప్రభుత్వాన్ని పాలకులను ప్రశ్నిస్తున్నారని తెలిపారు. నికరంగా నిలబడి ప్రజల సమస్యలను పాలకుల హామీలను ఎత్తి చూపి గట్టిగా ప్రశ్నించడాన్ని జీర్ణించుకోలేక రమేష్ రాజాపై అక్రమంగా కేసులు పెట్టారని, అక్రమ కేసులతో ఉద్యమాలను అణచి వేయలేరని తెలిపారు. ఎంత నిర్బంధం ప్రయోగిస్తే అదే స్థాయిలో పోరాటాల వెల్లువ వస్తుందని గుర్తు చేశారు. పాలకుర్తి చారిత్రక ఉద్యమ నేపథ్యం కలిగిన ప్రాంతమని, విప్లవోద్యమ వారసత్వాన్ని లిబరేషన్ కొనసాగిస్తుందని స్పష్టం చేసారు. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి జీడి సోమయ్య, పట్టణ కార్యదర్శి శివ ప్రసాద్, సారయ్య, సురేష్, సోమయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత పశు వైద్య శిబిరం



**జమ్మికుంట అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జమ్మికుంట మండలం మచనపెల్లి గ్రామంలో పశు ,గొర్రెల మరియు మేకల ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగినది. ఇందులో 120 బర్రెలు, 28 ఆవులు మరియు చిన్న దూడలు, 3080 గొర్రెలు మరియు మేకలకి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ బొజ్జం కల్పన,మండల పశు వైద్యాధికారి డా. ప్లవన్ మజుందార్, పశువైద్య సిబ్బంది, టిటికే మెడికల్ రిప్రజెంటేటివే మరియు రైతులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడుకు మద్దతుగా టిడిపి ఒక్కరోజు దీక్ష



**జనగామ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎమర్జెన్సీని తలపిస్తోన్న అరాచకాలని నిరసిస్తూ మహాత్మా గాంధీ జయంతి రోజు రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఒక్క రోజు సత్య గ్రహ (నిరాహార) దీక్ష చేస్తున్న మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి సంఘీ భావంగా జనగామ నియోజక వర్గ ఇంచార్జీ రామిని హరీష్ అధ్వర్యంలో ఒక్క రోజు సత్య గ్రహ నిరాహార దీక్ష పట్టణములో టీడిపి కార్యాలయంలో చేపట్టారు. ఈ కార్యక్రమములో పట్టణ అధ్యక్షుడు కొత్తపల్లి సమ్మయ్య, బెడిదే మైశయ్య, తాళ్ళపల్లి ఏల్లేష్, నామాల శ్రీనివాస్ గౌడ్, సీసా శ్రీధర్, గోళ్ల శ్రీనివాస్ రావు, గుగులోతు కనకరాజు, ఎండీ సీరాజు, ఎండీ ఏక్బల్, జనగామ వృకోధర్ రెడ్డి, పరకాల శ్రీనివాస్ గౌడ్, ఎండీ చోటేమియ, గడ్డం కృష్ణ, మమిడాల యాదగిరి, బూడిద సత్యనారాయణ, జిట్ట యాదగిరి, కొత్తపల్లి ధనసాగర్, బండ లక్ష్మాయ్య, మంచాల అరవింద్, సుద్దాల సురేష్, ఉల్లెంగుల అన్వేష్, రొడ్డ యెల్లరెడ్డి, చెన్నోజు ఆంజనేయులు, కుర్ర సాయి, తాటిపాముల శంకరయ్య, బర్ల గిరిబాబు, భైరు బాబు, కొణిదల కిషన్ ప్రసాద్, కొలిపాక రాములు, సన్నీ, అమనగంటి శ్రీకాంత్, కాడారు ప్రవీణ్ కుమార్, కుర్రేముల సిద్దయ్య గౌడ్, తదితరులు నిరాహార దీక్ష లో పాల్గొన్నారు.

# జనగామ సబ్ జైల్లో గాంధీ జయంతి



**జనగామ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** గాంధీ జయంతి సందర్భంగా జనగామ పట్టణంలో సబ్ జైల్లో గాంధీ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మహాత్మా గాంధీ జీ విగ్రహానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, జిల్లా లీగల్ సెల్ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి విక్రమ్, అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్, జైలర్ పి. కృష్ణ కాంత్ నివాళు లర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ.... మహాత్మ గాంధీజీ చూపిన మార్గంలో నడిచి అందరూ ప్రశాంతమైన జీవనం కొనసాగించాలన్నారు. క్షణిక ఆవేశంలో తెలియక కొంతమంది తప్పులు చేస్తారని ఆ తప్పులను గుర్తించి సరిదిద్దుకొని సన్మార్గంలో నడుచుకోవాలని కోరారు. జైల్లో ఉన్న ఖైదీల కోసం ఉచిత శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి బయటకు వెళ్లిన తర్వాత ప్రభుత్వం వివిధ రుణ సదుపాయాలు అందుబాటులో కి తెచ్చాయని వాటి ద్వారా ఉపాధి పొందాలన్నారు. మానసికంగా, శారీరకంగా ధృఢంగా ఉండాలని ఎలాంటి ఆందోళనలకు గురికావద్దని ఖైదీలకు సూచించారు. ఖైదీల సౌకర్యార్థం మంచి రుచికరమైన భోజనం ఏర్పాటు చేయాలన్నారు, జైల్లో టీవీలు ఏర్పాటు చేయడం జరిగిందని మంచి మంచి కార్యక్రమాలు వీక్షించాలని అన్నారు. సబ్ జైల్లోని వసతులను పరిశీలించారు. ఖైదీలకు కావాల్సిన సౌకర్యాలు, అందుతున్న సేవల గురించి సబ్ జైలర్ని అడిగి తెలుసుకున్నారు. గాంధీ జయంతి సందర్భంగా సబ్ జైల్లో ఖైదీలకు ఆటల పోటీలు నిర్వహించారు అందులో ప్రతిభ కనబరిచిన వారికి కలెక్టర్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ శ్రీనివాస్, జైల్ డాక్టర్ కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్షియల్

## బాలికల పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభం



**జనగామ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జనగామ జిల్లా మహాత్మా గాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఉమ్మడి వరంగల్ జిల్లా మహాత్మ జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్ని యల్ బాలికల పాఠశాలల క్రీడా పోటీలు ప్రారంభోత్సవం చేశారు. మహాత్మా జ్యోతిబాపూలే బిసి వెల్ఫేర్ రెసిడెన్నియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్ సొసైటీ లో ఉమ్మడి వరంగల్ జిల్లా బాలికల స్పోర్ట్స్, గేమ్స్ మీట్ ,2023- 24 సంబంధించి అండర్- 14 ,అండర్-19 ప్రారంభోత్సవం రఘునాథపల్లి బాలికల పాఠశాల కరుణాపురంలో నిర్వహించారు. ఈ కార్యక్రమ సమావేశంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ .టి .గురుబ్రహ్మం అధ్యక్షతన ముఖ్య అతిథి కే. శ్రీధర్ రావు ధర్మసాగర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ జనగామ జిల్లా సమన్వయధికారి ఎం .అనిత, వరంగల్ బాలికల కళాశాల ప్రిన్సిపల్ అంజిరెడ్డి, కాజీపేట్ ప్రిన్సిపల్ సోమయాజులు ,నల్లబెల్లి ప్రిన్సిపల్ దేవేందర్ అతిథులుగా పాల్గొన్నారు. జాతీయ జెండా, ఒలంపిక్ జెండా, బీసీ వెల్ఫేర్ సొసైటీ జెండాలు, డి.సి.ఓ. అనిత, అంజిరెడ్డి, టి . గురుబ్రహ్మం ఆవిష్కరించారు. జాతీయ గీతాన్ని ఆలపించారు . డి.సి.ఓ అనిత చే అతిథులు సంయుక్తంగా ఒలింపిక్ టార్చ్ ను వెలిగించి విద్యార్థులకు అందించి క్రీడా ప్రాంగణంలో పరుగులు తీయిం చారు. 18 పాఠశాలలు, 6 జూనియర్ కళాశాలల విద్యార్థులు మార్చి ఫాస్ట్ ద్వారా గౌరవ వందనం చేశారు. పాఠశాలల వారీగా నృత్యాలు, వివిధ విన్యాసాలు( లెజిమ్స్, డంబుల్స్) తో ఎంతో ప్రదర్శించి ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో 18 పాఠశాలల పీటీలు, ఎస్కార్ట్ టీచర్లు, స్థానిక పాఠశాల ఉపాధ్యాయులు ,ఆర్. మంజుల, జి .ధరణి, ఎం. ప్రవంతి, కే. పద్మ ,మైమున్న, మంజుల దేవి, జే. సరిత బీ. కవిత, స్వరూప, శిరీష, జి. ప్రవంతి, జి.దివ్య జ్యోతి, జి.నిశాంతి, రజిత, శశిరేఖ, సుమలత, సంధ్య, విజయ కుమారి, పి.టి. ఎం .సృజన, మౌనిక (హెచ్ .ఎస్ ) ఎల్ . రాజయ్య, బి. సునీత, బి. సుమలత, భవాని పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



**జనగామ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జనగామ పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు అరుగుల శ్రీనివాస్ అధ్యక్షతన 154 గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున మాట్లాడుతూ.... గాంధీజీ ఆశయాలను అందరం కలిసి ముందుకు తీసుకెళ్లాలని గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని అన్నారు. అతిథిగా పాల్గొన్న మున్సిపల్ కౌన్సిలర్ మహంకాళి హరిశ్చంద్ర గుప్త మాట్లాడుతూ.... అగ్రవర్గాల పేదలకు మోడీ 10 శాతం రిజర్వేషన్ ఇవ్వడం అభినందనీయమని, బీద వైశ్యుల కోసం గత 4 సంవత్సరాల క్రితం కేసీఆర్ హామీ ఇచ్చిన వైశ్య కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు పోకల లింగయ్య, రైస్ మిల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పజ్జురి జయహరి సంఘం అవోపా జిల్లా అధ్యక్షులు గంగిశెట్టి ప్రమోద్ కుమార్, ఆర్యవైశ్య సంఘం పట్టణ ప్రధాన కార్యదర్శి గట్టు వెంకటేశ్వర్లు, నాయకులు బెజగం బిక్షపతి, శివరామకృష్ణ ఎర్రం ప్రసాద్, లగిశెట్టి శంకర లింగం, చిలా కిరణ్, దోసపాటి శ్రీనివాస్, దారం ప్రభాకర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్య వైశ్య మహాసభ, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ సంయుక్తంగా జాతిపిత మహాత్మాగాంధీ



జయంతి సందర్భంగా ఘన నివాళులు. పాల్గొన్న ఆర్య వైశ్య మహాసభ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి ,ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ అధ్యక్షులు బిజ్జల నవీన్, పజ్జూరి గోపయ్య, ఆర్య వైశ్య మహాసభ ప్రధాన కార్యదర్శి జైన రమేష్.

# ఆశా కార్యకర్తల మానవహారం



**సైదాపూర్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల కేంద్రంలో ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ. 18వేలు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరవధిక సమ్మె 7వ రోజుకు చేరుకుంది. సోమవారం స్థానిక గాంధీ విగ్రహం చౌరస్తా వద్ద మానవహారం నిర్వహించారు. మండల అధ్యక్షురాలు పద్మ మాట్లాడుతూ, కరోనా కాలంలో ఆశా కార్యకర్తలు దేవతలు అని పొగిడిన పాలకులు కనీస వేతనం నిర్ణయం చేయడానికి కనీస స్పందన రాకపోవడంతో సమ్మె చేస్తున్నామని తెలిపారు. వెంటనే పరిష్కారం చూపకపోతే సమ్మె ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్యామల, స్వరూప, రుద్రమ్మ, నిర్మల , లక్ష్మీ రాజేశ్వరి, స్వరూప, ఇందిరా, కవిత, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో మహాత్మాగాంధీ జయంతి





**హుజురాబాద్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జాతిపిత స్వర్గీయ మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జయంతి వేడుకలు సోమవారం హుజూరాబాద్ పట్టణంలో ఘనంగా జరిగాయి గాంధీ జయంతి పురస్కరించుకొని ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పట్టణ శివారులోని కెసి క్యాంప్ వద్దగల మహాత్మా గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్ పర్సన్ రాధిక, వైస్ చైర్ పర్సన్ కొలిపాక నిర్మల, కమిషనర్ సల్వాది సమ్మయ్య, హుజురాబాద్ ఏసిపి ఎల్ జీవన్ రెడ్డి పూలమాలవేసి నివాళులర్పించారు. కోర్టు సముదాయంలో న్యాయమూర్తులు సబ్ సీనియర్ సివిల్ జడ్జి డి వీ నాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి పాలడుగు అలేఖ్య, సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి స్వాతి, సీనియర్ సూపరిండెంట్ లు అంజయ్య, రాజలింగమూర్తి గోపీనాథ్ నివాళులు అర్పించారు. అలాగే కాంగ్రెస్ పార్టీ, బిజెపి పార్టీల ఆధ్వర్యంలో వేరువేరుగా గాంధీ జయంతి వేడుకలకు నిర్వహించి గాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు బ్రెడ్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, బిజెపి పార్టీ నాయకులు, ఆర్యవైశ్య సంఘం నాయకులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఆర్టీసీ గ్యారేజ్‌లో గాంధీ జయంతి వేడుకలు

జగిత్యాల కోరుట్ల పట్టణం లోని పోతని భూమయ్య గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఆసరా ఫించన్ ల పంపిణీ కార్యక్రమం గాంధీ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల ఆర్టీసీ గ్యారేజ్ లో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు .ఈ సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ ఆవరణలో సిబ్బందితో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్టీసీ డిపో మేనేజర్ వెంకట నరసప్ప, అసిస్టెంట్ ఇంజనీర్ కవితా రెడ్డి ,ట్రాఫిక్ అసిస్టెంట్ మేనేజర్ పీవీ లక్ష్మి ,ట్రాఫిక్ మేనేజర్ జి ఎల్ నారాయణ, బస్ స్టేషన్ మేనేజర్ వీరయ్య, కంట్రోలర్లు రియాజ్, పరమేశ్వర్, పి. రాజ0 తదితరులు పాల్గొన్నారు.



# చొప్పదండి ఎమ్మెల్యేను అడ్డుకున్న ఆశా కార్యకర్తలు



**మల్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** మండల ప్రజా పరిషత్.ముందు .మండలంలోని అన్ని గ్రామాల ఆశా కార్యకర్తలు గత ఎనిమిది రోజుల నుండి నిరవధిక సమ్మెలో పాల్గొను చున్న ఆశ వర్కర్లు ఈరోజు గాంధీ జయంతి సందర్భంగా స్థానిక అంగడి బజార్లో గాంధీ విగ్రహానికి వినతి పత్రం అందించారు. అనంతరం అక్కడికి ఎమ్మెల్యే సుంకేరవి శంకర్ రావడంతో ఎమ్మెల్యే ను అడ్డగించి వారితో వాగ్వాదానికి దిగి మా సమస్యలు వెంటనే పరిష్కరించాలని సీఎం కి తెలియజేయాలని ఆశ వర్కర్లు కోరగా ఎమ్మెల్యే స్పందించి నేను త్వరగా మీ సమస్యలు పరిష్కారానికి సహకరిస్తానని హామీ ఇచ్చి వెళ్లిపోయారు.

# ఎల్‌జి సీడ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారి క్షేత్ర దిగుబడి ప్రదర్శన

**ఇబ్రహీంపట్నం అక్టోబర్ 02 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నంలో ఎల్‌జి సీడ్స్ కంపెనీ వారు మండలంలోని వర్షకొండ శివారులో గల కంతి మోహన్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో గత జూన్ నెలలో కంపెనీ ప్రచార నిమిత్తం మొక్కజొన్న విత్తనాలు విత్తగా పంట వివిధ తెగుళ్లకు తట్టుకొని అధిక దిగుబడినీయగా నేడు ఎల్‌జి కంపెనీ ప్రతినిధి అనిల్ కుమార్ ఆధ్వర్యంలో క్షేత్ర ప్రదర్శన అట్టహాసంగా జరిగింది. కంపెనీ ప్రతినిధి అనిల్ కుమార్ మాట్లాడుతూ " తాము కంపెనీ ప్రచార నిమిత్తం రైతు రమేష్ క్షేత్రంలో ఖరీఫ్ పంటగా మొక్క జొన్న విత్తగా పంట అన్నీ తెగుళ్లకు తట్టుకొని అధిక దిగుబడినివ్వడం హర్షణీయమన్నారు. రైతులు మా మొక్కజొన్న విత్తనాలు వాడి అధిక దిగుబడి లాభాలు పొందాలని చూచించారు. ఈ సందర్భంగా రైతు కంతి మోహన్ రెడ్డిని కంపెనీ ప్రతినిది అనిల్ కుమార్ శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులు కాటా దశరథ్ రెడ్డి, ఒద్దే రాజేందర్, యేషల గంగాధర్, బాస శ్రీనివాస్, ల్యాడ రాజారెడ్డి, కంతి మోజేష్, చిట్యాల శ్రీనివాస్,కచకాయల వసంత్,పుస్తెం రాకేష్, పూదరి శ్రీనివాస్, జంగిలి సత్తయ్య, కాట దశరత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# చిత్తశుద్ధిలేని శివపూజలేల ?

బిజెపి కూడా ఇతర పార్టీల లాగనే ఎన్నికల ముందు వరాలు కురిపించే పార్టీగా రుజువు చేసుకుంటోంది. బీహార్, కర్నాటకతో సహా గతంలో ఎన్నికలు జరిగిన రాష్ట్రాల్లో లాగానే తెలంగాణలో కూడా ప్రధాని మోడీ ఎన్నికల వరాలు గుప్పించారు. ఓ రకంగా ప్రజలను వెర్రివాళ్లను చేసే ప్రయత్నాలు తప్ప మరోటి కాదు. నిజానికి ప్రజల సమస్యలు తెలుసుకుని..వాటిని ముందే పరిష్కరించుకుంటూ పోతే..దాని ప్రతిష్ట పెరిగేది. ప్రజల్లో ఆదరణ దక్కేది. కానీ అలా చేయడం లేదు. తెలంగాణకు సంబంధించిన పలు సమస్యల విషయంలో పదేళ్లుగా దాటవేస్తూ వచ్చినారు. ఇది ప్రజలకు సంబంధించిన సమస్యలుగా గుర్తించినట్లుగా లేదు. కేవలం బిఆర్ఎస్‌కు సంబంధించిన డిమాండ్లుగా చూడడం వల్లనే నిర్ణయాలు తీసుకోవడంలో పదేళ్ల కాలం పట్టింది. ఈ క్రమంలో పదేళ విలువైన సమయం కాసా గడిచిపోయింది. తాజాగా పాలమూరు పర్యటనలో ప్రధాని ప్రకటించిన హామీలన్నీ ఎన్నికల హామీలుగానే చూడాలి తప్ప ప్రజలపై ప్రేమతో ప్రకటించినవిగా చూడడాని కి లేదు. ఎందుకంటే పసుపు బోర్డు, ములుగు గిరిజన వర్సిటీ డిమాండ్లు పదేళ్ల క్రితం నాటివి. ఇప్పటికే ప్రకటించివుంటే..అవి కార్యరూపం దాల్చివుంటే పసుపు రైతులకు మేలు జరిగి వుండేది. దశాబ్ద కాలంగా పసుపుబోర్డు కోసం నిజామాబాద్ రైతులు పోరాడుతున్నారు. వారు రకరకాల పోరాటాలు చేశారు. కానీ ప్రధాని మోడీ పెడచెవిన పెట్టారు. గిరిజన వర్సిటి విషయంలో కూడా రాష్ట్ర ప్రభుత్వం గత పదేళ్లుగా వినతులమీద వినతులు సమర్పిస్తూనే ఉంది. ఇలాంటి ముఖ్య నిర్ణయాలు ఆలస్యంగా తీసుకోవడం వల్ల మేలు జరగదు. ఎన్నికల సమయంలో ఈ నిర్ణయాలు ఇప్పటికప్పుడు అమలు కావు. ఇవి కేవలం ఎన్నికల హామీలుగానే చూడాలి. అందుకే తెలంగాణలో పసుపు బోర్డు ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని నరేంద్ర మోదీ కీలక ప్రకటన చేయగానే ప్రజల నుంచి పెద్దగా స్పందన రాలేదు. ఈ ప్రకటన పాలమూరులో కాకుండా నిజామాబాద్‌లో చేసివుంటే..ఆలస్యానికి గల కారాణాలు వివరించివుంటే మరోలా ఉండేది. నిజానికి గత ఎన్నికల సమయంలో నిజమాబాద్‌లో పసుపు బోర్డు ఏర్పాటు చేస్తామని చెప్పి మోసం చేశారని బీజేపీ నేతలపై విమర్శలు ఉన్నాయి. ఎన్నికల సమయంలో బోర్డు కోసం బాండ్ పేపర్ రాసిచ్చిన ఎంపి అర్వింద్ అది అమలు చేయించలేక పడ్డ అవస్థలు చెప్పలేం. ఈ క్రమంలో మరోసారి తెలంగాణ పర్యటనకు వచ్చిన ప్రధాని మోదీ.. రాష్ట్రంలో పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. ఇదొక్కటే కాకుండా అనేక పథకాలను ప్రకటించారు. శంకుస్థాపనలు చేశారు. ఇవన్నీ రానున్న ఎన్నికల కోసం ప్రకటించిన తాయిలాలుగానే చూడాలి. అలా కాదని అనలేం కూడా. ప్రధాని ప్రారంభించిన పనులు చూస్తే... 13,500 కోట్లతో చేపట్టనున్న పలు రకాల అభివృద్ధి పనులకు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఇందులో జాతీయ రహదారులు, రైల్వే తదితర అభివృద్ధి పనులున్నాయి. నాగ్‌పూర్- విజయవాడ ఎకనమిక్ కారిడార్ కు శంకుస్థాపన చేశారు. భారత్ పరియోజన ప్రాజెక్టులో భాగంగా హైదరాబాద్- విశాఖపట్నం కారిడార్ ను జాతికి అంకితం చేశారు. ఆయిల్ అండ్ గ్యాస్ పైప్ లైన్ ప్రాజెక్టుతో పాటు హైదరాబాద్- రాయచూరు ట్రైన్ ను ప్రారంభించారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్ కు చెందిన ఆరు కొత్త భవనాలను ప్రధాని మోదీ ప్రారంభించారు. ఇకపోతే కరోనా వ్యాప్తి తర్వాత ప్రపంచానికి పసుపు గొప్పదనం తెలిసిందన్న కారణం చూపి..ఇప్పుడే పసుపు గొప్పదనం గుర్తించినట్లుగా ప్రధాని మోడీ పసుపుబోర్డును ఏర్పాటు చేయబోతున్నట్లుగా ప్కరకటించారు. కరోనా తరవాత పలు దేశాలలో పసుపుపై పరిశోధనలు పెరిగాయని ,దేశంలో అత్యధికంగా తెలంగాణలో పసుపు ఉత్పత్తి అవుతుందని తెలిసిందే. రాష్ట్రంలో పసుపు రైతులకు ప్రయోజనం కలుగుతుందని పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయం

తీసుకున్నామని ప్రధాని మోదీ ప్రకటించారు. రైతుల సంక్షేమానికి ఎన్డీఏ ప్రభుత్వం ఎప్పటికీ కట్టుబడి ఉంటుందన్నారు. ఇదే క్రమంలో తెలంగాణకు కేంద్ర గిరిజన విశ్వవిద్యాలయం మంజూరు చేస్తున్నట్లు మోదీ వెల్లడించారు. రూ.900 కోట్ల వ్యయంతో ములుగు జిల్లాలో సమ్మక్క- సారక్క గిరిజన యూనివర్సిటీ పేరుతో ట్రైబల్ యూనివర్సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. తాజాగా చేపట్టిన వేల కోట్ల పనులతో ఎన్నో వేల మందికి ఉపాధి దొరుకుతుందని, ప్రయోజనం కలుగుతుందన్నారు. మరోవైపు తెలంగాణలో పలు జాతీయ రహదారుల నిర్మాణం చేపట్టామని, వాటికి నిధులు అందిస్తున్నామని చెప్పారు. హైవేల నిర్మాణం తో అన్ని రాష్ట్రాలతో తెలంగాణ అనుసంధానం పెరిగిందన్నారు. అయితే గత కొన్నేళ్లుగా అనేక సమస్యల పై తెలంగాణ ప్రభుత్వం ప్రతిపాదించిన ఒక్క సమస్యపైనా ప్రధాని పెదవి విప్పలేదు. పాలమూరు గడ్డ మీదకి వచ్చిన ప్రధాని మోదీ నిజామాబాద్ జిల్లాకి సంబంధించిన పసుపు బోర్డు అంశం ప్రకటించడం హాస్యా స్పదం. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వకపోవడం దారుణం. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వాలని బీఆర్ఎస్ ఎంపీలు పలుమార్లు పార్లమెంట్‌లో ఆందోళన చేసినా కేంద్రం కనీసం స్పందించలేదు. కర్ణాటక ఎన్నికల సమయంలో మాత్రం అక్కడి అప్పర్ భద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదా ఇవ్వడం మనం మరచిపోలేం. ఎన్నికలు దగ్గర పడుతున్నాయంటే కేంద్రం లోని బిజెపి పార్టీకి గిమ్మిక్కులు గుర్తుకొస్తాయని ప్రధాని ప్రకటనలతో సామాన్యులు కూడా తెలుసు కుంటున్నారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ అభివృద్ధిపై చిత్తశుద్ధి ఉంటే విభజన హామీలపై తక్షణమే చర్చ చేసి తెలంగాణకు ఇవ్వాల్సిన నిధులు విడుదల చేయాల్సి ఉంది. పసుపుబోర్డు ఏర్పాటు, గిరిజన వర్సిటీలకు తక్షణం నిధులు విడుదల చేసి, వాటిని పట్టాలకు ఎక్కించాలి. ఎన్నికల ప్రకటనకు ముందే అవి కార్యారూపం దాల్చేలా చర్యలు తీసుకోవాలి. అప్పుడే ప్రధాని ప్రకటనలపై ప్రజలకు విశ్వాసం కలుగుతుంది. లేకుంటే ఇవికూడా ఎన్నికల హామీలుగానే మిగిలిపోతాయి.

# నిజాంపై బాంబు విసిరిన తెలంగాణ విప్లవ వీరుడు

### అక్టోబర్ 3... నారాయణరావు పవార్ జయంతి



(రామ కిష్టయ్య సంగన భట్ల)
94405 95494

ఆయన ఒక పోరాట యోధుడు. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా పోరాడిన ధీరుడు. ప్రాణాలను పణంగా పెట్టీ, ప్రాణ త్యాగానికి సిద్ధపడ్డ త్యాగ ధనుడు. రాచరికంలో బందీ అయిన తెలంగాణ ప్రజల స్వేచ్ఛాకాంక్షను ప్రపంచానికి చాటడానికి, నిజాం ప్రభువు హత్యకై ఆయనపై బాంబును విసిరిన సాహస వంతుడు. ఆయనే పోరాటాల పురిటిగడ్డ తెలంగాణ ముద్దుబిడ్డ నారాయణ పవార్. బాంబు గురి తప్పినా, ఆయన బందీ అయినా, ఆయన త్యాగ నిరతి, స్ఫూర్తి దాయకం అయింది. పవార్ బాంబు వేసిన సంఘటనను పార్లమెంట్‌లో భగత్‌సింగ్ చేసిన సాహసంతో నాటి ప్రజలు పోల్చుకునే వారు. అయితే ఆ సాహస వీరునికి ప్రాధాన్యత దక్కలేదు. తానే స్వయంగా నిరాహార దీక్ష చేస్తే గానీ రాజకీయ ఖైదిగా గుర్తించలేదు. నాటి తరానికి పవార్ ఆదర్శవంతుడే అయినా, చరిత్ర ఆయన కు తగిన ప్రాధాన్యత ఇవ్వని కారణంగా, నాటి తరానికీ స్ఫూర్తి ప్రదాత అయిన పవార్ పేరు కూడా నేటి తరానికీ తెలియని దుస్థితి శోచనీయం. భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా, హైదరాబాద్ సంస్థాన ప్రజలు మాత్రం నిరంకుశ బానిసత్వంలో మగ్గక తప్పలేదు. సొంతం చేసుకోవడానికి విశ్వప్రయత్నం చేస్తూ రజాకార్లను ఉసిగొల్పాడు. నిజాంకు అండగా ఖాసిం రజ్వీ నేతృత్వంలోని రజాకార్లు గ్రామాలపై బడి దోపిడి చేయడం, ఇండ్లు తగల బెట్టడం నానా అరాచకాలు సృష్టించగా, హైదరాబాదు సంస్థానాధీశుడు ఏడవ నిజాం నవాబు ఉస్మాన్ ఆలీ ఖాన్ నుంచి విముక్తి కోసం సంస్థాన ప్రజలు 1946 నుంచి 1948 మధ్య వీరోచిత పోరాటం చేశారు.1926 అక్టోబర్ 3న వరంగల్‌లో జన్మించిన నారాయణరావు పవార్. బాల్యం నుంచే స్వేచ్ఛ భావాలు కలిగి అణచివేత ఏ రూపంలో ఉన్నా సహించేవాడు కాదు. 8వ తరగతిలోనే ఆర్య సమాజ్‌లో చేరాడు. నిజాం నవాబ్ ఆకృత్యాలు చదివాడు. ప్రత్యక్షంగా చూసాడు. అప్పుడే నిజాం నవాబ్‌కు వ్యతిరేకంగా పోరాడాలని నిర్ణయించు కున్నాడు. కొంత మంది యువకులతో కలిసి "ఆర్య యువక్రాంతి దళ్" ఏర్పాటు చేశాడు. దీనికి కొండా లక్ష్మణ్ బాపూజీ సలహాదారుడుగా ఆర్థిక సహాయం చేశాడు. సమకాలీన రాజకీయాలపై నిరంతరం చర్చించేవారు. " మారు వేశాలలతో వెళ్ళి హైదరాబాద్లో. జిన్నా "రెచ్చగొట్టే ఉపన్యాసం విన్నాడు.తెలంగాణ సాయుధ పోరుకు సంఘీభావంగా ఏదైనా చేయాలను కున్నారు. ప్రతి దినం సాయంత్రం నిజాం నవాబ్ దారుల్ షిఫాల ఉండే తన తల్లి సమాధిని దర్శించుకు నేందుకు వెళతాడని తెలుసుకుని మిత్రులతో కలిసి నైజాంను చంపాలని, ప్రాణత్యాగానికైనా సిద్ధపడ్డారు. నారాయణ పవార్, పండిత విశ్వనాథ్ బొంబాయి వెళ్లి బాంబులు కొనాలని బయలు దేరారు. మార్గ మధ్యలో షోలాపూర్ వద్ద కొండా లక్ష్మణ్ బాపూజీ కనబడ్డాడు. విషయం చెప్పారు. ఆరు వందల రూపాయ లిచ్చి జాగ్రత్తలు చెప్పి వెళ్లాడు. బొంబాయి వెళ్లి రెండు బాంబులు, రెండు రివాల్వర్లను తీసుకున్నారు. బాంబులు ఫెయిల్ అయితే రివాల్వర్, అదీ ఫెయిల్ అయితే శత్రువుకు మాత్రం చిక్కకూడదు, పథకం ఎక్కడ పొక్క కూడదు. ఇది పథకం.




హైదరాబాద్‌కు వచ్చిన పవార్ నిజాంను ఎందుకు చంపాలనుకున్నది వివరంగా ఒక ఉత్తరం రాసారు. పవార్, జగదీష్, గండయ్యలు దానిపై రక్తంతో సంతకం చేసి నారాయణ స్వామికి ఇచ్చారు. బాంబులు వేసిన తర్వాత విజయవాడకు వెళ్లి ఆ పత్రాన్ని పత్రికలకు, రేడియో సంబంధీకులకు, నారాయణ స్వామి ఇవ్వాలన్నది వారి పథకం. అనుకున్న విధంగావారు సంసిద్ధ మైన క్రమంలో, 1947 డిసెంబర్ 4న సాయంత్రం సుమారు 4 గంటల సమయాన, కింగ్‌కోఠి రోడ్డు నుండి తల్లి సమాధి దగ్గరకు వెళ్లే సమయంలో నిజాం ఇంటి ముందే గండయ్య, జగదీష్‌తో కలిసి పవార్ మాటు వేశాడు. పవార్ అందరికంటే ముందు ఉన్నాడు. ఒకవేళ అతని చేతిలో తప్పింకుంటే రెండోవాడు, అక్కడా తప్పితే మూడో వ్యక్తి పూర్తి చేయాలని రెడీ అయ్యారు. నిజాం కారు పవార్ దగ్గరకు రాంగనే కారుపై బాంబు విసిరాడు. అది గురి తప్పింది. కానీ ఆ బాంబు పేలుడుకు ఒక ఆడ మనిషి చనిపోయింది. మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే నిజాంపై రివాల్వర్‌తో కాల్చాలను కున్నాడు. ఈలోపే పోలీసులు పట్టుకున్నారు. బాంబు శబ్దం విన్న జగదీష్, గండయ్య పథకం విజయవంతమైందని అనుకొని వెళ్లిపోయారు. లేకుంటే నిజాంకు అదే ఆఖరి రోజు అయ్యేది. సైకిల్ ఆధారంగా గండయ్యను కూడా అరెస్టు చేశారు. ఐదు రోజులు నారాయణ పవార్‌ను పోలీసులు నానా చిత్ర హింసలు పెట్టారు. తన కేసును వాదించడానికి కోవడానికి వకీల్‌ను నియమించు కోక, స్వయంగా తానే తన వాదనలను వినిపించు కున్నాడు. ఎందుకు చంపాలను కు న్నాడో విచారణలో వివరించాడు. చివరికి కోర్టు పవార్‌కు ఉరిశిక్ష విధించింది. 1948 సెప్టెంబర్ 18న అది అమలు కావాల్సి ఉండగా, ఒక్క రోజు ముందు సెప్టెంబరు 17 న నిజాము నవాబు వల్లబాయి పటేల్ ముందు లొంగిపోగా, హైదరాబాద్ సంస్థానం స్వతంత్ర భారత్ లో విలీనం అయి పోయింది. సంస్థానం విముక్తి తర్వాత మిలిటరీ గవర్నర్ మేజర్ జనరల్ జె.ఎన్.చౌదరి, ఉరిశిక్షను యావజ్జీవ కారాగార శిక్షగా మార్చాడు. కాని వివిధ సంస్థల ఆందోళనతో 1949 ఆగస్టు 10న జనరల్ చౌదరి వీరిని విడుదల చేశాడు.అతనితోపాటు గండయ్య కూడా విడుదలయ్యాడు.ఎట్టకేలకు పవార్ 2009 ఆగస్టు 9న నాటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ ద్వారా పవార్ సన్మానించ బడి నాడు. నారాయణరావు పవార్ 85 యేళ్ళ వయసులో హైదరాబాద్‌లోని కేర్ ఆస్పత్రిలో, 2010, డిసెంబర్ 8 న కన్నుమూసాడు. తెలంగాణ గర్వించ దగిన పవార్ లాంటి దీరులను, త్యాగ ధనులను భావితరాలకు తెలిసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. నాటి చరిత్ర ను మరవకుండా ఉండేందుకు వైయక్తిక, చారిత్రక సంఘటనలను, సందర్భాలను పాఠ్యాంశాలుగా చేయాలి.

## సాహితీ ప్రేమికులకు ప్రత్యేకం




'ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుట కు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.com కు పంపవచ్చు...

-ఎడిటర్

# కండ బలం కన్న తెలివి మిన్న



మగధ దేశములో రాణా ప్రతాప్ సింగ్ రాజు వినగానే చుట్టూ పక్కల రాజులకు వణుకు పుట్టేది. తండ్రి చనిపోగానే 20 ఏళ్ల వయసు లోనే రాజుగా బాధ్యతలు తీసుకొని అన్ని విద్యలలో ఆరి తేరి సైనిక బలాన్ని పెంచి గెరిల్లా యుద్ధం తో పొరుగు రాజ్యాల ను స్వాధీన పరచుకున్నాడు.అతనికి కుస్తీ పోటీ అన్న ఎంతో ఇష్టం .క్రమశిక్షణకు పెట్టింది పేరు గుర్రపు స్వారీ కత్తి యుద్ధాలు ధైర్య సాహసాలకు ఆయనకు ఆయనే సాటి. తరాల నుండి వస్తున్న మూఢ నమ్మకాలు నమ్మే వాడు కాదు. ఆచరించే వారిని పిలిపించి నరబలులు హింసలు చేయవద్దని హితవు చెప్పేవాడు .మనిషి మనిషి గా బతుకడానికి ఎన్నో కార్యక్రమాలు చే బట్టి మానవత్వం చాటుకున్న మగధ మహారాజు. తన దైన శైలిలో పరిపాలనా దక్షుడు అని అనిపించుకున్నాడు. అన్ని కులాలను సమానముగా చూసే వాడు.అందరి అభి మానం చూరగొన్న రాజుగా పేరు ప్రఖ్యా తులు సంపాదించాడు. రాజ్య సంపద ప్రజల సంపద గా బావించి అందరిలో," మన రాజ్యం మన దేశం" బావన స్ఫురింపచేశాడు . రాజ్యాన్ని కంచుకోటగా తయారుచేశాడు. రాజ్యములో నివసించే పిల్లలకు పెద్దలకు ప్రతాప్ సింగ్ అంటే ఎనలేని అభిమానం .అక్కడి సైనికులే కాదు ప్రజలు కూడా యుద్ధం చేయడానికి సిద్దంగా ఉండేవారు. అతని రాజ్యం పై దండెత్తడానికి ఎవరు సాహసించే వారు కాదు. పిల్లల లో గుర్రపు స్వారీ కుస్తీ పోటీలు పెట్టీ గెలుపొందిన వారికి లక్షలు విలువ చేసే కానుకలు ఇచ్చేవాడు. దానితో రాజ్యములో యువత బలముగా ఉండేది. ప్రజల సహకారం రాజుకు కొండం త అండ గా ఉండేది. కళా పోషకుడు కూడా వేడుకల చేయుట ఆయనకు ఎంతో సరదా. దసరా పండుగ సందర్భముగా రాజు తన దర్బార్ లో 20 సంవత్సరాల పిల్లలకు కుస్తీ పోటీ పెట్టీ నెగ్గిన వారికి పది లక్షలు ఇచ్చి సన్మానం చేస్తానని రాజ్యం లో దండోరా వేయించాడు. పోటీ సమయం రానే వచ్చిం ది. భీమ అనే కుర్రాడు కండలు తింపు కుం టు రింగు లోకి దిగి యువత కు తొడ గొట్టి సవాల్ విసిరాడు.రండి రా రండి. నన్ను ఓడించే వారెవ్వరో రండి అని చెప్పగానే అందరూ చప్పట్లు కొట్టారు . ఒక్కొక్కరు వచ్చిన భీమ్ చేతిలో ఒడి పోతున్నారు .మీసం మెలేసి దమ్మున్న వాడు ఎవరో రావాలి అని ఛాలెంజ్ విసిరాడు భీమ"ఎప్పుడు వీడి దేనా గెలుపు ఇంకెవ్వరూ లేరా అని రాజు అనుకొనుచుండగానే జనం లో నుండి ఒక బక్క పలుచటి పొడుగాటి కుర్రాడు దూసుకొని వచ్చాడు. బరి లోకి దిగి నాడు. వీడెవ్వ ౦రా బాబు తుమ్మితేనే కొట్టుకొని పోయే వాడు భీమ తో పోటీ పడుతాడా ! విడ్డూరం తప్పుకొమ్మని కేకలు వేస్తూ ఉండగా మధ్య వయసున్న అతను లేచి 'నా కొడుకు పిరికి పంద కాదు బెదిరిస్తే బెదిరే వాడు అంతకన్నా కాదు వాడు విక్రమార్కుడు ". మన రాజు రాణా ప్రతాప్ సింగ్ యే వాడికి స్ఫూర్తి "ఒరేయ్ చూపించురా నీ తడాఖా" అంటూ ధైర్యం నూరి పోసాడు.. విక్రమార్కుడునీ చూసి భీమ ఎగతాళి చేసాడు . నాతో నీవు పోటీ యా ? నవ్వి పోతారు ప్రాణాలతో బయట పడదడం నీకు ఇష్టం లేదా అన్నాడు. అప్పుడు విక్రమార్కుడు వట్టి మాటలు కట్టి పెట్టు నన్ను ముట్టుకొని చూడు అన్నాడు. భీమ పది సార్లు రింగు చుట్టూ తిరిగిన విక్రమార్కుడు చిక్కితే ఒట్టు భీమ కు ఒళ్ళంత చెమటలు పట్టి శరీరం మోయలేక అవస్థలు పడుతున్నాడు. కదలికలు చురుకు గా లేవు.పట్టు తప్పి బొక్కబోర్లా పడుతుంటే అందరు నవ్వి పోతున్నారు.రాజు కూడా ఆశ్చర్య పోయాడు.ప్రత్యర్థి బలహీనతలను పసిగట్టిన విక్రమార్కుడు ఇదే అదనుగా బావించి ఒక్కసారి సింహం లా దుమికి నడుం చుట్టూ చేతులు వేసి ఉడుము పట్టు లా పట్టి భీమ్ ను నేల కూల్చినాడు. కింద పడితే లేవలేని స్థూలకాయం వెంటనే విక్రమార్కుడు గెలిచి నట్లు రాజు ప్రకటించగానే ఈలలు చప్పట్లు మార్మోగినాయి. రాజు విక్రమార్కు డుని దగ్గరికి పిలిచి ఎక్కడ తర్ఫీదు పొంది నావు. మీ తల్లిదండ్రులు ప్రోత్సహించారా ? అని అడుగగా నాకు తల్లి లేదు ఆమె చేతబడి చేసిందని పిచ్చి జనం కొట్టి చంపారు తన తండ్రి చదువుకున్న వాడు అతని క్రమ శిక్షణ నాకు అబ్బింది .మీ విజయగాధలు వినడం వలన నాలో కసి పట్టుదల పెరిగింది అభ్యాసం చేశాను.ఈ పోటీ లో నెగ్గ గలిగినాని చెప్పగా రాజు పొంగి పోయి పది లక్షలు బహుమానంగా ఇచ్చి సన్మానం చేసినాడు.రాజ్యములో చేత బడులు నిషేదించుతు దండోరా వేయించినాడు.అప్పటి నుండి మూఢనమ్మకాలు లేని రాజ్యంగా తిరుగు లేని రాజుగా పరిపాలనా కొనసాగించాడు.

**పూసాల సత్యనారాయణ**
**హైదరాబాద్, 9000792400**

# పౌరహక్కులకు భంగం కలిగితే న్యాయవ్యవస్థ జోక్యం తప్పనిసరి

- **వ్యవస్థలన్నింటికీ భారత రాజ్యాంగమే మార్గనిర్దేశకం**
- **సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు**

హైదరాబాద్,అక్టోబర్2 : దేశంలో వ్యవస్థలన్నింటికీ భారత రాజ్యాంగమే మార్గనిర్దేశకంగా నిలుస్తుందని..సుప్రీంకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు స్పష్టం చేశారు. పౌరుల ప్రాథమిక హక్కులకు భంగం కలిగించే ఏ సందర్భంలోనైనా న్యాయ వ్యవస్థ జోక్యం తప్పనిసరి అభిప్రాయపడ్డారు. హైదరాబాద్‌లో జరిగిన ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్, తెలంగాణ కమిటీ ఏర్పాటు చేసిన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరయ్యారు. న్యాయవ్యవస్థకు స్వయం ప్రతిపత్తి కల్పించిన భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతి పెద్దదని వ్యా ఖ్యానించారు. న్యాయ, శాసన, కార్యనిర్వహక వ్యవస్థల విధులు, పరిమి తులు, అధికారాల గురించి రాజ్యాంగం స్పష్టంగా నిర్దేశించిం దన్నారు. హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ తెలంగాణ కమిటీ ఆధ్వర్యంలో "రాజ్యాంగం-ప్రజలమైన మేము" పేరుతో సదస్సు జరిగింది. 'రాజ్యాంగం ప్రాథమిక నిర్మాణం పునఃపరిశీలన' అనే అంశంపై విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ లావు నాగేశ్వరరావు ప్రసంగించారు. న్యాయ, శాసన, కార్యనిర్వాహక వ్యవస్థల విధులు, పరిమితులు, అధికారాల గురించి రాజ్యాంగం స్పష్టం గా నిర్దేశి ంచినట్లు ఆయన తెలిపారు. పార్లమెంట్, రాష్ట్రాల శాసనసభలు పౌరులకు ఉపయుక్తమైన శాసనాల్ని రూపొందించాల్సి ఉందన్నారు. న్యాయవ్యవస్థకు రాజ్యాంగం స్వయం ప్రతిపత్తి కల్పించిందన్న ఆయన చట్టసభలు రూపొం దించే చట్టాలు ప్రజల మనోభావాలను కించపరిచేట్లు ఉంటే న్యాయవ్య వస్థ జోక్యం చేసుకుంటుందని స్పష్టం చేశారు. అలాంటి చట్టాల అమలు ను నిలిపివేసిన సందర్భాలు గతంలో ఎన్నో ఉన్నాయని పేర్కొన్నారు. ఇవాళ మనం ప్రజాస్వామ్యం ఫలాలు పొందుతున్నామంటే.. పార్లమెంటు, కార్యనిర్వాహక వ్యవస్థలపై న్యాయవ్యవస్థ జోక్యం చేసుకోవడమే కారణం. న్యాయస్థానాలే సర్వోన్నతమని నేను చెప్పడం లేదు. దేశంలో ఏ వ్యవస్థ సుప్రీం కాదు.. రాజ్యాంగం మాత్రమే సుప్రీం. పార్లమెంటు సర్వోన్నతమని రాజకీయనాయకులు చేసే నినాదాలు సరికాదు. రాజ్యాంగానికి లోబడి పౌరుల హక్కులు కాపాడటం మనందరి విధి. న్యాయవ్యవస్థకు చెందిన వ్యక్తులుగా ఇది మాకు అదనపు బాధ్యత ని అన్నారు. ఏడు దశాబ్దాల న్యా యవ్యవస్థ అనే అంశంపై ఒడిశా హై కోర్టు విశ్రాంత ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ ఎస్.మురళీధర్ ప్రసంగిం చారు. "రాజ్యాంగ సమాఖ్య స్ఫూర్తి" అనే అంశంపై ఉమ్మడి రాష్ట్ర హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ టి.రజని, రాజ్యసభ సభ్యులు జాన్ బ్రిట్టాస్ ప్రసంగించారు. సామాన్యులకు ఏదైనా అన్యాయం జరిగితే హైకోర్టు, సుప్రీం కోర్టులకు రాలేరన్న జస్టిస్ రజని.. వారికి అందుబా టులో ఉండే తాలూకా కోర్టులు బలోపేతం కావాల్సి ఉందని అభిప్రా యపడ్డారు. ఈ సెమినార్‌లో ఐలు రాష్ట్రకమిటీ ప్రచురించిన ప్రత్యేక సంచికను జస్టిస్ లావు నాగేశ్వరరావు విడుదల చేశారు. కర్ణాటక హైకోర్టు విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ నాగ మోహన్‌దాస్ రచించిన రాజ్యాంగం మనకేమిచ్చింది..? అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాజ్యాంగం-ప్రజలు అనే అంశంపై నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో విజేతలకు బహుమ తులు అందజేశారు. ఈ సదస్సులో ఐలు రాష్ట్రశాఖ అధ్యక్ష, ప్రధానకార్య దర్శులు కొల్లి సత్యనారా యణ, కె.పార్థసారథి, ఎం.వి.దుర్గాప్రసాద్, సీహెచ్ శైలజ పాల్గొన్నారు.

# మాదాపూర్ డ్రగ్స్ కేసులో ఇద్దరు నైజీరియన్లు అరెస్టు

### నార్కోటిక్ పోలీసులు ముమ్మర దర్యాప్తు

హైదరాబాద్,అక్టోబర్2 : మాదకద్రవ్యాల వ్యవహారంలో నార్కోటిక్ పోలీసులు దర్యాప్తు ముమ్మరమైంది. ఇటీవల మాదాపూర్‌లో జరిగిన డ్రగ్స్ పార్టీకి సంబంధించి తెలుగు సినీ పరిశ్రమకు చెందిన ఫైనాన్షియర్లు, నిర్మాతలు, నటుల లింకులు బయటపడడం కలకలం రేకెత్తించింది.పోలీసులు సేకరించిన ఆధారాలతో బెంగళూరులో డ్రగ్స్ కీలక సూత్రధారులైన నైజీరియన్ల అరెస్టు చేశారు. వారిని పోలీసు కస్టడీలో తీసుకుని విచారిస్తున్నారు. ఈ కేసులో మరికొంత మందిని విచారణకు.. నోటీసులు జారీ చేసేందుకు నార్కోటిక్ పోలీసులు రంగం సిద్ధం చేస్తున్నారు. అయితే ఈ విచారణలో వెలుగులోకి వస్తున్న విషయాలతో పోలీసులు దర్యాప్తును మరింత ముమ్మరం చేస్తున్నారు. తాజాగా ఈ కేసులో ఇద్దరు నైజీరియన్లను అరెస్టు చేసిన పోలీసులు రెండ్రోజుల్లో మరికొంత మందిని అదుపులోకి తీసుకోబోతున్నట్లు తెలిసింది. మాదక ద్రవ్యాల వ్యవహారంలో ఇంకా ఎవరెవరు ఉన్నారనే కోణంలో పోలీసుల విచారణ కొనసాగుతోంది. కీలక నిందితులైన బెంగళూరుకు చెందిన నైజీరియన్లను కస్టడీలో తీసుకుని విచారిస్తున్నారు. నిందితుల కాల్‌డేటా, చాటింగ్స్ వంటివి ముందుంచి వారిని ప్రశ్నిస్తున్నారు. తొలుత తమకు డ్రగ్స్ అంటే తెలియదని బుకాయించి.. ఆ తర్వాత ఆధారాలు చూపగానే వాస్తవాలు వివరిస్తున్నట్లు సమాచారం. సమయంలో మాదకద్రవ్యాల గురించి తనకు తెలియదంటూ మాటమార్చారని.. పోలీసులు ఆధారాలు అతని ముందు ఉంచేసరికి ఏమీ మాట్లాడలేకపోయాడని తెలిసింది. ఈ కేసు విషయంలో మరోసారి తనని విచారించే అవకాశం ఉందని నార్కోటిక్ పోలీసులు తెలిపారు. పోలీసు కస్టడీలో ఉన్న సినీ నిర్మాత.. కళ్ల ముందు ఆధారాలున్నా అమాయకుడినని బుకాయించబో యాడు. అయితే అతని ముందు కూడా ఆధారాలు ఉంచే సరికి విచారణకు సహకరిస్తానని తెలిపినట్టు సమాచారం. మరో వైపు ఈ వ్యవహా రంలో మరికొంత మందిని ప్రశ్నించేందుకు పోలీసులు సిద్ధమవుతున్నారు. ఒకటి రెండు రోజుల్లో కొందరికి నోటీసులు ఇవ్వనున్నట్టు సమాచారం. దీంతో మరిన్ని విషయాలు బయటకి వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. మాదకద్రవ్యాల కేసుల్లో విదేశీయులను విచారించడం పోలీసులకు తలనొప్పిగా మారుతోంది. ఈ వ్యవహారంలో పట్టుబడుతున్న నైజీరియన్లు ఎప్పుడు ఎలా ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. గంజాయి తీసుకోవడం తమ దేశంలో సర్వసాధరణమని ఎదురు తిరుగుతున్నారని తెలిసింది. దీంతో వారి నుంచి వాంగ్మూలం సేకరించడంలో పోలీసులు ఇబ్బందులు పడుతున్నారు. అనువాదకుల ద్వారా వారి నుంచి వాంగ్మూలం సేకరిస్తున్నారు. విచారణ సమయంలో నైజీరియన్లు కేకలు వేస్తూ.. అరుస్తుండటంతో.. వారి నుంచి వాంగ్మూలం రాబట్టడం పోలీసులకు సవాల్‌గా మారింది. అన్నీ సమస్యలను అధిగమిస్తూ.. పోలీసులు అతి కష్టంమ్మీద వారి నుంచి వాంగ్మూలం సేకరిస్తున్నారు.



prajamantalau daily pages (03-10)_times of varha main (13-2).qxd 10/2/2023 11:05 PM Page 4



## జాతీయ స్థాయి కరాటే పోటీలలో పథకాలు సాధించిన

### విద్యార్థులను అభినందించిన మెట్ పల్లి ఎస్.ఐ




**మెట్‌పల్లి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో ఇటీవల జపాన్ కరాటే అసోసియేషన్ ఇండియా తెలంగాణ స్టేట్ సిద్దిపేట ఆధ్వర్యంలో నిర్వహించిన 37వ జాతీయ స్థాయి ఫోటోకాన్ కరాటే టి.హెచ్.ఆర్. కప్ 2023 పోటీలలో మెట్ పల్లి పట్టణ కేంద్రానికి చెందిన జె.కె.ఎ.ఐ. షోటోకాన్ కరాటే అసోసియేషన్ మెట్ పల్లి కి చెందిన 28 మంది విద్యార్థులు పథకాలు సాదించారు. పతకాలు సాధించిన కరాటే విద్యార్థులను మెట్ పల్లి పోలీస్ స్టేషన్ ఎస్.ఐ శ్యామ్ రాజ్ కార్యాలయంలో వారి చేతుల మీదుగా గెలుపొందిన ప్రశంసా పత్రాలు, పథకాలు అందజేశారు. అనంతరం మెట్ పల్లి ఎస్ఐ ని జిల్లా కరాటే అసోసియేషన్ అధ్యక్షులు ప్రధాన శిక్షకులు ప్రవీణ్ కుమార్, వంశీ నాయుడు, పవన్ కళ్యాణ్, నవీన్ లు సన్మానించారు. ఎస్.ఐ శ్యామ్ రాజ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మెట్ పల్లి ఎస్.ఐ శ్యాంరాజ్, జిల్లా ప్రధాన కరాటే శిక్షకులు మాస్టర్ ప్రవీణ్ కుమార్, మండల ప్రధాన ప్రధాన శిక్షకులు మాస్టర్ వంశీ నాయుడు, కరాటే మాస్టర్లు నవీన్, పవన్ కళ్యాణ్, శివ, అరుణ్, సురేందర్, ఆల్ రౌండర్ గంగాధర్, ఎస్పీ రమణ, ప్రవీణ్, శ్రీనివాస్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మా గాంధీ జయంతి

### నివాళులర్పించిన జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు ఘన నివాళులు అర్పించారు. నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని జువ్వాడి స్వగృహం జువ్వాడి భవన్లో జరిగిన కార్యక్రమంలో మహాత్మా గాంధీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు నయీం, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, పట్టణ కార్యదర్శులు మ్యాకల నర్సయ్య, దండవేని వెంకట్, ఎంబేరి సత్యనారాయణ, వాసం అజయ్, నజ్జు, గని భాయ్, జబ్బార్, శశి తదితరులు పాల్గొన్నారు.

## లాల్ బహుదూర్ శాస్త్రి, మహాత్మా గాంధీ జయంతి



**మెట్‌పల్లి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకొని పాత బస్టాండ్ వద్ద ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు పూలమాల వేసి జయంతి వేడుకలు జరిపారు. గాంధీ జయంతి పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కృష్ణారావు, సాయి కృష్ణ టాకీస్ చౌరస్తాలో గల గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, మండలాధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి, కొమిరెడ్డి లింగారెడ్డి, జెట్టి లక్ష్మణ్, సంతోష్ రెడ్డి ,అక్క పెల్లి, తిరుపతి గౌడు, పుల్ల రాజా గౌడు, ముఖీమ్, చిరంజీవి, శంకర్, బాలయ్య, ఆనంద్, వెంకటేశ్, నరేష్, మారుతి, తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి



**మెట్ పల్లి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** మెట్ పల్లి లో మున్సిపల్ ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సాయి కృష్ణ టాకీస్ చౌరస్తా లో గల గాంధీ విగ్రహానికి మున్సిపల్ వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్స్, కో ఆప్షన్స్, అధికారులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలు జరిపారు.

## నెరవేరబోతున్న పసుపు బోర్డు కల

**మెట్ పల్లి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** పసుపు రైతుల చిరకాల కోరిక అయిన పసుపు బోర్డు కల నెరవేరబోతున్న సందర్భంలో పసుపు రైతులకు మద్దతుగా నిలిచిన పన్నాల తిరుపతి రెడ్డి, మామిడి నారాయణరెడ్డి లను మేడిపల్లి రైతులు సన్మానించారు. వారికి ఉ ద్యమాభి వందనాలు తెలియజేసారు. వారు మాట్లాడుతూ.... ఇది రైతుల విజయమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి రైతులు తదితరులు పాల్గొన్నారు.



# రైతుల సంక్షేమమే బీజేపీ ధ్యేయం

### బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపెల్లి గోపాల్ రెడ్డి

**కోరుట్ల /కథలాపూర్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నిన్న జరిగిన సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలో నేషనల్ టర్మరిక్ బోర్డును ఏర్పాటు చేస్తామని చెప్పడం చాలా ఆనందదాయకం ఈరోజు కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో రైతులు మరియు భారతీయ జనతా పార్టీ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకోన్నారు. ఈ సందర్భంగా బీజేపీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు కోడిపల్లి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.... రైతులు ఎన్నో సంవత్సరాలుగా చేస్తున్న పోరాటానికి ఫలితం దక్కిందని అన్నారు ప్రధానమంత్రి నిన్న ప్రకటన చేయడం పసుపు బోర్డు ఏర్పాటు చేసి రైతులకు మేలైన వంగడాలతో పాటు మార్కెటింగ్ సదుపాయము అధిక దిగుబడులు వచ్చే విధంగా ప్రయత్నం చేస్తామని వారు చెప్పడం జరిగింది గత లోక్ సభ ఎలక్షన్లలో 178 మంది రైతులు పసుపు బోర్డు ఏర్పాటు చేయాలని ఎన్నికల్లో పోటీ చేయడం జరిగింది. భారతీయ జనతా పార్టీ తరపున పోటీ చేసిన పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ఇచ్చిన మాట ప్రకారం పసుపు బోర్డు ఏర్పాటుకు కృషి చేసినారని తెలిపారు అనేకమంది రైతులు వారితో విన్నవించడమే కాకుండా పసుపు బోర్డు ఏర్పాటు చేయడంలో కీలకపాత్ర పోషించారని అంతకుముందు 2014 ఎలక్షన్లలో గెలిచిన కల్వకుంట్ల కవిత ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోగా అనేకమార్లు రైతులను అవహేళన చేసిందని దుయ్య బట్టారు రైతులకు మేలు చేయడమే బిజెపి ప్రభుత్వ ధ్యేయమని ఈ టర్మరిక్ బోర్డును ఏర్పాటు చేస్తామని చెప్పిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ఈ ప్రాంత రైతులు కృతజ్ఞతలు తెలియజేశారు అదేవిధంగా పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు సిరికొండ గ్రామం నుండి 2019 లోక్ సభ ఎలక్షన్లలో నిజామాబాద్ ఎంపీగా పోటీ చేసిన ఏనుగు తిరుమల్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ఎంపీ అరవింద్, బండి



సంజయ్, కేంద్ర మంత్రి రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డికి రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు సంతోష్ రెడ్డి, రాచమడుగు వెంకటేశ్వరరావు, బద్రి సత్యం, గాంధారి శ్రీనివాస్, శ్రీరాముల ప్రకాష్, మల్యాల మారుతి, నరెడ్ల రవి, ప్రవీణ్, ప్రతాప్, అనిల్ రెడ్డి, ప్రమోద్, అఖిల్ అనేక మంది రైతులు పాల్గొన్నారు.



## గాంధీ లో ఘనంగా జాతిపిత జయంతి వేడుకలు

**సికింద్రాబాద్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** గాంధీ ఆసుపత్రిలో సోమవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని జాతిపిత మహాత్మాగాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆసుపత్రి ఆవరణలోని గాంధీ విగ్రహానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రొ. రాజారావు, డిప్యూటీ సూపరింటెండెంట్ ప్రొ. శోభన్ బాబు లు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో ఆర్ఎంవో లు డా. జయకృష్ణ, డా. వెంకటరమణ, డా. యోగేందర్, నర్సింగ్ సూపరింటెండెంట్ మంగమ్మ, సెక్యూరిటీ సూపర్ వైజర్లు శివాజీ, ఆంజనేయులు, శ్రీకాంత్, రేణుక, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



మహాత్మ గాంధీ జయంతి సందర్భంగా మెట్ పల్లి పట్టణంలోని ఖాదీలో వారి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, వారి తనయుడు డా. సంజయ్. (ప్రజామంటలు)

## మహాత్మా గాంధీ చరిత్రను వక్రీకరించే వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు

### మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్



**హుస్నాబాద్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** పూజ్య జాతిపిత మహాత్మా గాంధీ మరియు జై జవాన్ జై కిసాన్ నినాదంతో దేశాన్ని ముందుకు నడిపించిన స్వర్గీయ లాల్ బహదూర్ శాస్త్రి గారి జయంతిని పురస్కరించుకొని నేడు హుస్నాబాద్ నియోజకవర్గంలోని పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నేతల సమక్షంలో హాజరై మహాత్మా గాంధీ విగ్రహానికి, లాల్ బహుదూర్ శాస్త్రి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.... ఇప్పుడు కేంద్రంలో రాష్ట్రంలో అధికారంలో ఉన్న రాజకీయ పార్టీలు ఈ దేశానికి వాళ్లే స్వాతంత్రాన్ని తీసుకు వచ్చినట్లుగా చరిత్రను వక్రీకరించి మహాత్మా గాంధీ గచేసిన త్యాగాన్ని కనుమరుగు చేసే విధంగా ప్రచారం చేస్తున్నారు. 70 సంవత్సరాల ఆజాదీకా ఉత్సవాలలో మహాత్మా గాంధీ, లాల్ బహదూర్ శాస్త్రి, నెహ్రూ చరిత్ర లేకుండా స్వాతంత్రం ఉందా అని ప్రభుత్వంలోని పెద్దలు ఒక్కసారి ప్రశ్నించుకోవాలి. రాజకీయ వైశమ్యాలతో గాంధీ చరిత్రను వక్రీకరించే ప్రయత్నం చేస్తే భవిష్యత్తులో మీ పేరు ఉచ్చరించే వారు కూడా ఉండరనే వాస్తవాన్ని గుర్తించాలి.ఎన్నో సంవత్సరాల నుండి ఘనంగా జరుపుకుంటున్న మహాత్మా గాంధీ జయంతి రోజును తప్పుదోవ పట్టించడానికి కొత్త అంశాల ను తెరమీదికి తెచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ విధంగా ఎన్ని ప్రయత్నాలు చేసినా గాంధీ చరిత్రను గాంధీ త్యాగాన్ని ప్రజలు మరువలేరని తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కేడం లింగమూర్తి ,హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బంక చందు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి సందర్భంగా ర్యాలి



**సైదాపూర్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** సైదాపూర్ మండల వెన్కేపల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో స్వచ్ఛత హి సేవలో భాగంగా అక్టోబర్ 2 గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభ నిర్వహించి, ర్యాలీతో మానవహారంగా ప్రతిజ్ఞ చేసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి పాలభిషేకం చేసారు. ఈ కార్యక్రమంలో సైదాపూర్ ఎస్సై జన్ను ఆరోగ్యం మాట్లాడుతూ.... మహాత్మా గాంధీ మన భారత దేశానికి సత్యాగ్రహం అనే, హింసకు పాల్పడకుండా, అహింసకు తావు లేకుండా, ఒక్క చుక్క రక్తము కనబడకుండా, స్వతంత్రం తెచ్చిన మహనీయుడు మన బాపూజీ అలాంటి వ్యక్తులు ఇప్పటికీ మన భారతదేశంలో చాలా అరుదు గా ఉండటం అనేది ఘమనార్ధకం బాపూజీ చేసినటువంటి త్యాగాలను మనం ఈనాటి పౌరులకి తెలియజేసినటు వంటి అవసరం ఎంతైనా ఉంది అని సంభాషించారు. మండల సర్పంచుల ఫోరం ఆధ్యక్షుడు కొండ గణేష్, ఉప సర్పంచ్ కొత్త మధుసూదన్ రెడ్డి, కార్యదర్శి జక్కి. తిరుమల, వార్డ్ సభ్యులు దుంపేటి. అంజనేయులు, ఈరాల శ్రీనివాస్, కొత్త లక్ష్మీ, మునిపాల సమత, తూటి స్వరూప, కోఫ్షన్ సభ్యురాలు రజిత, కారోబార్ రమేష్, ఏఎన్ఎం హైమవతి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహ్మోద్ గూడ యూపీహెచ్సీలో స్వచ్ఛా హి సేవా



**సికింద్రాబాద్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** ప్రధానమంత్రి మోదీ పిలుపు మేరకు పలు చోట్ల స్వచ్ఛతా హి సేవా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం 10 నుంచి 11 గంటల వరకు ఆయా సంస్థలు, కార్యాలయాలు, నాయకులు శ్రమదాన కార్యక్రమాలను నిర్వహించి, తమ కార్యాలయాల ఆవరణలో, రోడ్లపై పారిశుద్ధ్య పనులను చేశారు. మహ్మోద్ గూడ లోని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ లో నిర్వహించిన స్వచ్ఛ్ త హి సేవా లో భాగంగా ఆసుపత్రి వార్డులు, బయట పరిశుభ్రత పనులను వైద్య సిబ్బంది నిర్వహించారు. కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డా. ఎలిజబెత్ రాణి, ఆశా కార్యకర్తలు ఉమ, మానస, లీల, రాధ, ధన, రేణుక, దేవి, మనీల, జరీనా, సారిక, శశి, విజయ, అనిత, సోని, మమత, అయేషా, సుమ, వినయ్ పాల్గొన్నారు.

## మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో స్వచ్ఛ భారత్



**కోరుట్ల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇచ్చిన పిలుపు మేరకు స్వచ్ఛ భారత్ అనే నినాదం తో కోరుట్ల మన ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఏక్ దిన్ ఏక్ ఘంటా ఏక్ సాథ్ అనే కార్యక్రమం చేపట్టారు ఇందులో భాగంగా బస్టాండ్ సమీపంలో పరిసర ప్రాంతాలను శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలువేరి లక్ష్మీ రాజం మాట్లాడుతూ.... కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్వచ్ఛ భారత్ అనే నినాదంతో దేశ మరియు కోరుట్ల పట్టణ ప్రజలు తమ పరిసరాలను శుభ్రంగా ఉండేలా చూసుకోవాలని అదేవిధంగా మన పరిసరాలు శుభ్రంగా ఉంటే ఆరోగ్య పరంగా బలంగా ఉంటామని మనమందరం కలిసి ఆరోగ్య భారతాన్ని నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఊరుమడ్ల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి అల్లే రాము, కోశాధికారి పెడిమల్ల రాజు, ఉపాధ్యక్షులు మీర్జా ముక్రమ్ బేగ్, పాత్రికేయ సభ్యులు రమేష్, గంగాధర్, నరేష్, దయా మదన్ గంగాధర్, ఎండీ. హుస్సేన్ ప్రవీణ్ మరియు నాగరాజు పాల్గొన్నారు.

## ఇందిరానగర్‌లో ఉచిత మెగా వైద్య శిభిరం



**సికింద్రాబాద్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** కోహెన్స్ లైఫ్ సైన్సెస్ , బంజారాహిల్స్ లయన్స్ క్లబ్ సహాకారంతో తిరుమలగిరి కానాజిగూడ లోని ఇందిరానగర్ కమ్యూనిటీ హాల్ లో జనహిత సేవా ట్రస్ట్ ఉచిత మెగా మెడికల్ క్యాంపు నిర్వహించారు. అపోలో హాస్పిటల్ డెంటల్, జనరల్ ఫిజిషీయన్, ఆప్తామాలజిస్ట్ డాక్టర్లు 171 మంది పేషంట్లకు ఆర్.బీ.ఎస్, బీపీ, హెచ్. జీ, ఫిజియోథెరపీ తదితర వైద్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులను అందచేశారు. అలాగే ఎనీమియా ముక్త్ భారత్ కార్యక్రమంలో భాగంగా భారత్ వికాస్ పరిషత్ ఆధ్వర్యంలో ఎనీమియా పేషంట్లకు ఉచితంగా వైద్యపరీక్షలు నిర్వహించి మందులను అందచేశారు. కార్యక్రమంలో లయన్ సురేశ్, జనహిత సేవా ట్రస్ట్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# గాంధీజీ కళలు కన్న గ్రామ స్వరాజ్యం

### సిఎం కెసిఆర్ సాకారం చేస్తున్నారు : జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత

**జగిత్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** గాంధీ జయంతి సందర్భంగా జగిత్యాల జిల్లా పరిషత్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన జగిత్యాల జిల్లా పరిషత్ చైర్ పర్సన్ దావ వసంత సురేష్. సందర్భంగా జెడ్పీ చైర్ పర్సన్ మాట్లాడుతూ....కోట్లాది మంది ప్రజలు కుల, మతాలకు అతీతంగా పూజించే వ్యక్తి గాంధీ. అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చారని చెప్పారు. దేశానికి స్వేచ్ఛ కోసం కుల,మతాలకు అతీతంగా అందరూ పోరాడారని గుర్తు చేశారు. మహాత్మ గాంధీ అడుగుజాడల్లో నడవటమే ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. మహాత్మా గాంధీ అందించిన అహింస ఉద్యమం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందని అన్నారు. మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు కల్వకుంట్ల చంద్రశేఖర రావు సారధ్యంలో నెరవేరిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇంఛార్జి జెడ్పీ సీఈవో నరేష్, డిప్యూటీ సీఈవో రఘువరణ్, అడిషనల్ డిఆర్డిఏ సుధీర్, జిల్లా పరిషత్ మరియు పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్.హెచ్.ఆర్.సి. అధ్వర్యంలో గాంధీ జయంతి

### గాంధీ సేవలను కొనియాడిన రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు



**జగిత్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జాతీయ మానవ హక్కుల కౌన్సిల్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు నక్క గంగారాం అధ్యక్షతన మహాత్మా గాంధీ జయంతి ఉత్సవాలను సోమవారం జగిత్యాలలో ఘనంగా నిర్వహించారు. సంస్థ రాష్ట్ర అధ్యక్షులు అయిల్నేని శ్రీనివాస్ రావు ఆదేశాలతో జిల్లా కేంద్రంలోని పురానిపేట లో గల గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి ఉత్సవాలను జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ రావు మాట్లాడుతూ మహాత్మా గాంధీ స్వాతంత్ర్యం కోసం చేసిన పోరాటం, దేశానికి ఆయన సేవలను కొనియాడారు. భారత దేశ ప్రజలంతా స్వేచ్ఛా జీవులుగా వారికున్న అన్ని హక్కులను సక్రమంగా సాధించుకున్నప్పుడే మనకు నిజమైన స్వాతంత్ర్యం లభించినట్లు అని వివరించారు. అందుకే గాంధీ ఆనాడే చెప్పాడు మనకు ఇప్పుడే అసలయిన స్వాతంత్ర్యం రాలేదు, అర్ధరాత్రి ఒంటరిగా మహిళ ఎలాంటి ఆటంకాలు లేకుండా తిరుగగలిగిన నాడే మనకు నిజమైన స్వాతంత్ర్యం వచ్చినట్లు అని గాంధీ చెప్పిన మాటలను ఆయన గుర్తు చేశారు. ప్రపంచానికి అహింస, సత్యాగ్రహ సిద్ధాంతాలను అందించిన గాంధీ మార్గం ఎప్పటికీ ఆదర్శప్రాయమనీ, అనుసరణీయమని అన్నారు. ఈ కార్యక్రమములో జగిత్యాల జిల్లా అధ్యక్షులు నక్క గంగారాం, కన్వీనర్ కొక్కుల ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్, హక్కుల ఉద్యమకారుడు చుక్క గంగారెడ్డి, యువజన అధ్యక్షులు సుంకే సంతోష్, రాష్ట్ర, జిల్లా కార్యవర్గ సభ్యులు గాలిపెల్లి గంగ ప్రసాద్, బాలె వరుణ్, ముత్తు స్వామి, మహిళలు గంగం జలజ, పాత రాణి, కాసారపు పద్మ, శైలజ, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మహాత్మాగాంధీ కి ఘన నివాళి




**కోరుట్ల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** లయన్స్ క్లబ్ ఆఫ్ కోరట్ల మరియు లయన్స్ క్లబ్ ఆఫ్ కోరుట్ల కోటి నవ దుర్గ మహిళా క్లబ్ వారి ఆధ్వర్యంలో జాతిపిత మహాత్మాగాంధీ జయంతి మరియు మాజీ ప్రధాని, భారతరత్న లాల్ బహదూర్ శాస్త్రి జయంతి పురస్కరించుకొని వారికి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వారు నిస్వార్థంగా దేశానికి చేసిన సేవలు గుర్తు చేసుకొని, భావి తరాలు కూడా వారినుంచి స్ఫూర్తి పొందాలని క్లబ్ నాయకులు పేర్కొనడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో రెండు క్లబ్బుల అధ్యక్ష కార్యదర్శులు వనపర్తి రమ్య – చంద్ర మోహన్, కుందారపు ప్రేమలత – మహేందర్, కోశాధికారులు కొండబత్తిని రాధిక – కృష్ణ లు , జోన్ ఛైర్మన్ అల్లాడి శోభ, పోల హిమబిందు మరియు క్లబ్ సీనియర్ నాయకులు గంద్ర దిలీప్ రావ్, అల్లాడి ప్రవీణ్ కుమార్, ఎలిమిల్ల ఉషా కిరణ్, మంచాల జగన్, దండం రాజ్ స్వరాజ్, పోల రఘు నందన్, నల్ల గంగాధర్, పడాల నారాయణ గౌడ్, పొలాస రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగూడలో మహాత్మాగాంధీ, ఎల్.బీ. శాస్త్రి జయంతి వేడుకలు



**సికింద్రాబాద్, అక్టోబర్ 02 (ప్రజామంటలు):** పూజ్య బాపూజీ మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలను బీజేపీ నాయకులు చిలకలగూడ వద్ద ఘనంగా నిర్వహించారు. పార్లమెంట్ సభ్యులు డా.కే.లక్ష్మన్ గాంధీజీ, లాల్ బహుదూర్ శాస్త్రి లకు నివాళులు అర్పించారు. అనంతరం స్కూల్ విద్యార్థులకు నోటు పుస్తకాలు, వాటర్ బాటిల్స్ ను అందచేశారు. బీజేపీ నాయకులు ఆదం విజయ్ కుమార్, అకారం రమేశ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు శ్యాంసుందర్ గౌడ్, తడిసిన రాజశేఖర్ రెడ్డి, బండ కార్తీక రెడ్డి, బండపల్లి సతీష్, నాగేశ్వర్ రెడ్డి, ప్రభు గుప్తా, హరి అకారం రమేశ్, అంబాల రాజు పాల్గొన్నారు.



గాంధీ జయంతి సందర్భంగా కల్నల్ డాక్టర్ మాచర్ల బిక్షపతి జనగామలో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు. పాల్గొన్న జనగామ రచయితల సంఘం అధ్యక్షులు అయిలా సోమనర్సింహచారి, కవి హృదయం సాహిత్య వేదిక వ్యవస్థాపకులు పెట్లోజు సోమేశ్వరాచారి, కవులు కళాకారుల ఐక్యవేదిక కన్వీనర్ జి. కృష్ణ.

## జగిత్యాల జిల్లాలో మంత్రి కేటీఆర్ మీటింగ్ సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్స్




**జగిత్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** నేడు (అక్టోబర్ 03) జగిత్యాల జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవ సందర్భంగా జగిత్యాల పట్టణంలో పలు ట్రాఫిక్ ఆంక్షలు విధించడం జరుగుతుంది. వాటి వివరాలు ఈ క్రింది విధంగా ఉన్నవి.

### భారీ వాహనాల గురించి ట్రాఫిక్ డైవర్షన్.

కరీంనగర్ నుండి కోరుట్ల వైపు వెళ్లే వాహనాలు పెద్ద కెనాల్ బైపాస్ ద్వారా కోరుట్ల వైపు వెళ్ళవలసి ఉంటుంది. ధర్మపురి వైపు నుండి కోరుట్ల, కరీంనగర్ వైపు వెళ్లేవారు తమ వాహనాలను పొలాస నుండి తిమ్మాపూర్ బైపాస్ మీదుగా వెళ్ళవలసి ఉంటుంది. కోరుట్ల వైపు నుండి కరీంనగర్ వైపు వెళ్లే వాహనదారులు చలిగల్ బైపాస్ మీదుగా వెళ్ళవలసి ఉంటుంది.

### జగిత్యాల పట్టణంలో రోడ్ డైవర్షన్స్:

ఓల్డ్ బస్టాండ్ నుంచి గొల్లపల్లి వెళ్లేవారు వయా చిన్న కెనాల్ బైపాస్ మీదుగా వెళ్ళవలసి ఉంటుంది. జగిత్యాల కు వచ్చే వాహనదారులు పైన తెలిపిన ట్రాఫిక్ అంశాలను గమనించి, సహకరించగలరని కోరుచున్నామన్నారు.

### మీటింగ్ కు వచ్చే వారికీ పార్కింగ్ ప్రదేశాలు :

కోరుట్ల, రాయికల్ నుండి వచ్చేవారు వాహనదారులు న్యూ బస్టాండ్ మీదుగా వచ్చి ఓల్డ్ బస్టాండ్ వద్ద ప్రజలను దింపి మిషన్ కంపౌండ్ / ఎస్.కె.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజీలో తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవలసి ఉంటుంది. కరీంనగర్, మల్యాల వైపు నుండి వచ్చేవారు న్యూ బస్టాండ్ మీదుగా వచ్చి ఓల్డ్ బస్టాండ్ వద్ద ప్రజలను దింపి తమ వాహనాలను మిషన్ కాంపౌండ్/ ఎస్.కె.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజీలో తమ వాహనాలను పార్కింగ్ చేసుకోవలసి ఉంటుంది. ధర్మపురి, సారంగాపూర్ నుండి వచ్చే వాహనదారులు ఓల్డ్ బస్టాండ్ వద్ద ప్రజలను దింపి తిరిగి తమ వాహనాలను మిషన్ కాంపౌండ్ /ఎస్.కె.ఎన్.ఆర్. డిగ్రీ కాలేజీలో పార్కింగ్ చేసుకోవలసి ఉంటుంది. గొల్లపల్లి వైపు నుండి వచ్చే వాహనదారులు గొల్లపల్లి బైపాస్ ఎక్స్ రోడ్ వద్ద ప్రజలను దింపి తిరిగి మోతే పార్టీ ఆఫీస్ పక్కన గ్రౌండ్లో పార్కింగ్ చేసుకోవలసి ఉంటుందన్నని సబ్ డివిజనల్ పోలీస్ అధికారి, జగిత్యాల ఒక ప్రకటనలో తెలిపారు.

## పొలాసలో నరేంద్ర మోడీకి పాలాభిషేకం



**జగిత్యాల రూరల్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ ప్రధాని నరేంద్రమోడీ చేసిన ప్రకటనతో సోమవారం పొలాసలో బిజెపి శ్రేణులు మోడీకి పాలాభిషేకం చేశారు. స్థానిక చౌరస్తాలో పొలాస శక్తి కేంద్ర ఇంచార్జ్ ఓల్లాల రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో బిజేపి శ్రేణులు మోడీకి జిందాబాద్ లు కొడుతూ మోడీ లాంగ్ లీవ్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం మోడీ చిత్రపటానికి పాలభిశేఖం చేశారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ ఉత్తర తెలంగాణలోని ఎందరో రైతుల ప్రధాన పంట అయిన పసుపు పంటకై ప్రధాని నరేంద్రమోడీ పసుపు బోర్డును ఏర్పాటు చేస్తూ తీసుకొన్న నిర్ణయం ఎందరికో ప్రయోజన మన్నారు. రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో చేస్తోందని రానున్న ఎన్నికల్లో ప్రజలు బీజేపీని ఆశీర్వాధిస్తారని రాజశేఖర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో 117 బూత్ అధ్యక్షులు కుర్మా రాజు, 119 బూత్ అధ్యక్షులు మెళ్ళ దామోదర్,120 బూత్ అధ్యక్షులు సంగ తిరుపతి, కుర్మా రమేశ్, మెల్ల లక్ష్మిరాజం, గోసం గారి నాగరాజు, మిల్కురి రాజన్న, తోట సత్యం, గడ్డి మల్లేష్, మిక్కురి గంగన్న, రెంటం తిరుపతి, ఎడ్ల మల్లేశం, బుర్ర వేణు, ఉప్పు కిషన్, నడిపి గంగన్న, గోపు తిరుపతి, కత్రోజీ భుమేష్, ఉప్పు రోహిత్, రేంటం గంగారెడ్డి, పడాల లక్ష్మణ్, దర్నేని మహేష్, పొడేటి నారాయణ నాయకులు, రైతులు, పాల్గొన్నారు.

## 8న పరేడ్ గ్రౌండ్‌లో ముదిరాజ్ల ఆత్మగౌరవ సభ



**సికింద్రాబాద్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** ముదిరాజ్ లు ఐక్యతగా పోరాడే సమయం వచ్చిందని, అడుక్కోవడం కాకుండా శాసించే స్థాయికి ముదిరాజ్ లు చేరాలంటే ముదిరాజ్ జాతి అంతా ఒక్క తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని ఆలిండియా ముదిరాజ్ సమాజ్ ఎగ్జిక్యూటివ్ మెంబర్, తెలంగాణ ఉద్యమకారుడు పొట్లకాయల వెంకటేశ్వర్ అన్నారు. ఆయన సోమవారం మీడియాతో మాట్లాడుతూ.... ఈనెల 8న సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ లో ముదిరాజ్ ల ఆత్మ గౌరవ సభ నిర్వహించ తలపెట్టామని, దీనికి రాష్ట్రంలోని ప్రతి ముదిరాజ్ కుటుంబం నుంచి ఒక్కరు కదలి రావాలని పిలుపునిచ్చారు. పోరాడి హక్కుగా వచ్చే వాటాను సాధించుకోవాలని, ముదిరాజ్ ల ఆత్మగౌరవాన్ని కాపాడుకుందామని అన్నారు. సమావేశంలో తెలంగాణ మన ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అద్యక్షులు చొప్పరి శంకర్ ముదిరాజ్, నాయకులు దేవుడు సాంబన్న, మహేశ్, శ్రావన్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## అహింసతోనే అఖండ భారతావనికి స్వాతంత్ర్యం తీసుకొచ్చిన మహాత్ముడు గాంధీజీ

### జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్



**జగిత్యాల ఆక్టోబర్ 02 (ప్రజామంటలు):** మహాత్మాగాంధీ 154వ జయంతి వేడుకలు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎగ్గడి భాస్కర్ గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... గాంధీజీ సూచించిన శాంతి, అహింస, సత్యం మార్గంలో ముందుకు సాగాలని గాంధీ సన్మార్గంలో ప్రయాణిస్తూ నమ్మిన సిద్ధాంతాలను విలువలను నిబద్ధతతో ఆచరించడం వల్ల ఆయన కీర్తి ప్రతిష్టలు విశ్వవ్యాప్తం అయ్యాయని అన్నారు. స్వాతంత్రం కోసం గాంధీజి చేసిన సేవలు మరువలేనివి అన్నారు. భారతావనికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం అందించడం కోసం చేసిన పోరాటానికి గాంధీజీ ఎంచుకున్న శాంతి, అహింస మార్గం భారతీయులకే కాదు.. యావత్ ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచిందిని అన్నారు. దేశ అభివృద్ధి కోసం నిస్వార్థంగా మనమందరం సేవలు అందించాలని ఆయన ఆశయాల సాధనకు మనందరం కృషి చేయాలని అన్నారు. గాంధీజీ గారి జీవితం అందరికీ స్ఫూర్తిదాయకం అని ఆయన ఆశయాలను కొనసాగించడమే మన%శీ% ఆయనకు ఇచ్చే ఘన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ ప్రభాకర రావు, అడిషనల్ ఎస్పీ ఏఆర్ భీమ్ రావు, డీఎస్పీలు వెంకటస్వామి, సురేష్, రంగారెడ్డి, ఎస్ బి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ లు నాగేశ్వర రావు, వెంకటేశ్వర్లు ఆర్ ఐ లు జానీ మియా, రామకృష్ణ, వేణు, జిల్లా పోలీసు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## ఒంటిపై కిరోసిన్ పోసుకొని నిప్పంటించుకున్న మహిళ



**మల్లాపూర్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** మల్లాపూర్ మండల కేంద్రంలోని పెద్దమ్మ కాలనీకి చెందిన గుండ నరసింహులు తండ్రి కాంతయ్య, వైశ్య అను వ్యక్తితో గత 20 సంవత్సరాల క్రితం మెట్ పల్లి పట్టణం చైతన్య నగర్ కు చెందిన మ్యారాల తులసీరాం తండ్రి శంకరయ్య, వైశ్య కుమార్తె కవిత (40) తో వివాహం జరిగింది. మృతురాలికి ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కుమార్తె వైష్ణవి కి పెళ్లి విషయంలో నిన్న రాత్రి ఇద్దరికీ గొడవ జరిగింది. కూతురు డిగ్రీ చదువుతుండడంతో వద్దు అని, తల్లి చేద్దాం అని తండ్రి ఇద్దరు గొడవపడ్డారు. ఈ క్రమంలో 02/10/2023 ఉదయం 4:20 గంటల ప్రాంతంలో కవిత ఒంటిపై పోసుకొని కిరోసిన్ నిప్పంటించుకుంది. కేకలు వేయడంతో ఇంటి పక్కన ఉన్న వ్యక్తులు అరవడం వల్ల అల్లుడు నరసింహులు లేచి మంటలు ఆర్పే ప్రయత్నం చేశారు. మాకు అల్లుడు విషయం తెలపడంతో వచ్చి చూసే సమయానికి నా కూతురు కవిత మరణించింది. నా కూతురు మృతిపై మాకు అనుమానం ఉంది అని తండ్రి తులసిరామ్ స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నవీన్ కుమార్ తెలిపారు.

## దూప దీప నైవేద్యం - అర్చకులకు శిక్షణా తరగతులు



**కొడిమ్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** తెలంగాణ వ్యాప్తంగా దేవాదాయ ధర్మాదాయ శాఖ వారిచే అక్టోబర్ 1,2,3 తేదిలలో నిర్వహించే పునఃశ్చరణ అర్చక శిక్షణా తరగతులలో భాగంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవ్థానంలో, ఉమ్మడి కరింనగర్ జిల్లా సహాయ కమీషనర్ చంద్రశేఖర్, వేములవాడ కార్యనిర్వ నిర్వహణాకారి కృష్ణప్రసాద్ ఆధ్వర్యంలో చాత్తాన శ్రీవైష్ణవ ఆగమము గూర్చి అర్చకులకు కొండగట్టు ఆంజనేయస్వామి దేవస్థానం వేదపండితులు మారుతిస్వామి, జితేంద్ర ప్రసాధ్ స్వామి, చిరంజీవి స్వామి, కపిందర్ స్వామి శిక్షణ ఇవ్వడం జరిగింది. ఇట్టి శిక్షణా కార్యక్రమంలో జగిత్యాల జిల్లా దూపదీప నైవేద్యం అద్యక్షులు నాగరాజు మహేంద్రాచార్య, కరీంనగర్ జిల్లా దూప దీప నైవేద్యం అద్యక్షులు నాగరాజు సంపత్ కూమార్, కొడిమ్యాల మండల దూప దీప నైవేద్యం అద్యక్షులు నాగరాజు రమేశ్ మరియు 300 మంది అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహాత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలి

### జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా



**జగిత్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జాతీపిత మహత్మాగాంధీ ఆశయాలను, ఆదర్శాలను ప్రతీ ఒక్కరు స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. సోమవారం మాహత్మాగాంధీ 154 వ జయంతి సందర్భంగా సమీకృత కలెక్టరేట్ లో గాంధీజీ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ , ప్రతీ ఒక్కరూ అహింస, శాంతి మార్గంలో నడవాలని, మన దేశానికి స్వాతంత్ర్యము సముపార్జించిన మహానీయుడు మహాత్మగాంధీ అని కొనియాడారు. ఆయన చూపిన మార్గములో నడిచి, దేశాన్ని అభివృద్ధి పథంలో తీసుకువెళ్లాలని అన్నారు. అంతకుముందు అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, సిబ్బంది గాంధీ చిత్ర పటానికి పుష్పాలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, దివాకర, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి సాయిబాబా, డిపిఆర్ఓ యన్. భీమ్ కుమార్, కలెక్టరేట్ పరిపాలన అధికారి హన్మంతు రావు, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నంబి పార్థసారధి (విజ్జన్న) గుండెపోటుతో మృతి

### నంబి వేణుగోపాలచార్యులు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్



**జగిత్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** పట్టణంలోని వేణుగోపాలస్వామి ఆలయ పూజారి నంబి వేణుగోపాలచార్యులు తమ్ముడు పార్థసారధి (విజ్జన్న) గుండెపోటు తో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్. వెంట నాయకులు టివి సూర్యం, సమిండ్ల శ్రీనివాస్, శ్రీరామ్ బిక్షపతి, తాజొద్దిన్, తదితరులు ఉన్నారు.

prajamantalau daily pages (03-10)_times of varha main (13-2).qxd 10/2/2023 11:05 PM Page 6



# సంప్రదాయ రీతిలో సంకట హర చతుర్థి

### ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు

### (రామకిష్టయ్య సంగనభట్ల)



**ధర్మపురి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** కృష్ణ పక్ష చతుర్థిని సంకష్ట హర చతుర్థి అంటారు. వినాయకుని ఆరాధకులు సంకట వినాయక వ్రతం అనేది అత్యంత ప్రాముఖ్యమైన వ్రతంగా భావిస్తారు. ఆ రోజు అంతా ఉపవాసం వుండి సంకట గణేష పూజ సాయంకాలం జరిపి, చంద్రదర్శనం అయినాక వారి ఉపవాసంకు ముగింపు పలికి ఏదన్నా తింటారు. సంకట చతుర్థి ప్రాముఖ్యత భవిష్య పురాణంలోనూ నరసింహ పురాణం లోనూ చెప్పబడింది. సంకట చతుర్థి మహత్యం శ్రీ కృష్ణుడు యుధిష్టరునికి వివరించాడు. సంకట అంటే కష్టములు, ఇబ్బందులు, సమస్యలను హర అంటే హరించేది అని అర్థం. ఋగ్వేదంలో గణపతి వేదాలు, జ్ఞానములకు, కర్మిష్టులకు, సర్వవ్యాపక భక్తుల ప్రభువని సర్వగణాలకు అధిదేవతని, సర్వాహ్లాదకరుడని, సర్వులకు జ్యేష్టుడని, అధినాయకుడని, ఉత్తమ కీర్తి సంపన్నుడని కీర్తించబడ్డాడు. గణపత్యధర్వ శీర్షోపనిషత్తులో గణపతి సర్వవ్యాప్తమైన పరబ్రహ్మ స్వరూపమని సృష్టి స్థితి లయములకు కారకుడని, సర్వ కార్యములకు సృష్టికి కర్త హర్త అని ఆనందమయుడని చిన్మయుడని, లంబోదరుడని, శూర్ప కర్ణుడు రక్తం గుడిగా అభివర్ణించారు. అటువంటి గణపతి సంకటాలను దూరం చేసేవాడని సంకట హరుడుగా పూజించడం అనాదిగా వస్తున్నదే. సంకటహరుని పూజించడానికి కృష్ణ పక్ష చతుర్థి ప్రసిద్ధి. సంకట హర చతుర్థి గురించి శ్రీకృష్ణుడు, ధర్మ రాజుకు వివరించినట్లు పురాణ కథనం.

### సంకట హర చతుర్థి ప్రత్యేకత:

కృష్ణ పక్ష చతుర్థి సంకష్టహర, సంకటహర చతుర్థి అంటారు. ఈరోజు దినమంతా ఉపవాస ముండి, సాయంత్రం , నిశి పూజ, చంద్రదర్శనానంతరం భోజనాలు చేయడం, నిర్దేశిత ఆచారం. ఇలా చేస్తే సకల కష్టాలు, సంకటాలు తొలగి పోయి, సంకట నాశకుడైన విఘ్న నాయకుని కృపకు పాత్రులు, జన్మ రాహిత్యం , మోక్షం సిద్ధించి, సప్త జన్మలు అవసరం లేకనే శాశ్వత గణేశ లోక ప్రాప్తి కలుగనున్నట్లు పురాణాలు వివరిస్తున్నాయి. తలపెట్టిన పనులకు విఘ్నాలు కలుగుతూ అశాంతి, మానసిక, శారీరిక రుగ్మతలు, రుణ బాధలు, అనేక కష్టాలు కలుగుతున్నప్పుడు దుష్టగ్రహ పీడన నివారణ కొరకై ప్రతి నెలా సంకష్టహర చవితి నాడు యథాశక్తి విఘ్నేశ్వరుని పూజలు జరపడం సంప్రదాయం. సంకట హర చతుర్థి నాడు కలశ, గణపతి పూజ, పుణ్యాహవాచనం, మహా గణపతి అధర్వ శీర్ష పూజలు, అభిషేకం, అష్టోత్తర అర్చనలు, నివేదన, హారతి, మంత్రపుష్పం, నీరాజన, తీర్థ ప్రసాద వితరణాది సాంప్రదా యక క్రతువులను నిర్వహించడం, భక్తుల గోత్రనామాదులతో ప్రత్యేక అర్చనలు, గణపతి ఉపనిషత్ యుక్త అభిషేకా దులను నిర్వహించు కోవడం, భక్తులు తమ స్వగృహాల లోనూ గణపతి పూజ లొనరించి రాత్రి చంద్ర దర్శనానంతరం అరగించడం సనాతన సంప్రదాయం. సంకష్ట చతుర్థి నాడు వినాయక వ్రతాచరణ ద్వారా కుజ దోష సమస్యలు తొలగి పోగలవని, సంకటాలన్ని తొలిగి సఫలత లభించగలదని వరం ప్రసాదించారని పురాణాలు స్పష్టం చేస్తున్నాయి.

### ఈశాన్య గణపతికి ప్రత్యేక పూజలు:

భాద్రపద కృష్ణ పక్ష చతుర్థి సందర్భంగా ధర్మపురి క్షేత్రంలో శ్రీలక్ష్మి నరసింహ స్వామి దేవస్థాన అనుబంధ దేవాలయమైన శ్రీరామ లింగేశ్వర ఆలయ సంబంధిత ఈశాన్య గణపతికి " సంకటహర చతుర్థి" ప్రత్యేక పూజలు నిర్వహించారు. గణపతి ఉపనిషత్తులతో అభిషేకం హారతి మంత్రపుష్పం కార్యక్రమంలు నిర్వహించగా, దేవస్థానం కార్యనిర్వహణాధికారి సంకటాల శ్రీనివాస్, వేదపండితులు ముత్యాల శర్మ, పాలెపు ప్రవీణ్ కుమార్, అభిషేకం పురోహితులు బొజ్జ రాజగోపాల్, అర్చకు లు విశ్వనాథం, సాయికుమార్ రెనవేషన్ కమిటి సభ్యులు, సూపరింటెండెంట్ కిరణ్ కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్, భక్తులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## ముగిసిన గాంధీ జయంతి పక్షోత్సవాలు



**గుంతకల్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ జన్మదిన సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 గాంధీ జయంతి వరకు అనేక సేవా కార్యక్రమాలు మెడికల్ క్యాంప్ రక్తదాన శిబిరాలు మొదలకు సేవా కార్యక్రమాలను పక్షం రోజులపాటు పక్షోత్సవాలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమం ముగింపు సోమవారం గాంధీ జయంతి తో పూర్తి అయినట్లు తెలిపారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు గాంధీ ఫోటోకు పూలమాలవేసి శ్రద్ధాంజలి ఘటించడం జరిగినది గాంధీజీ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని అహింసా సిద్ధాంతం ద్వారా మన దేశానికి స్వాతంత్రం తెచ్చిన మహా గొప్ప వ్యక్తి అని మరియు బ్రిటిష్ వారిని మన దేశం నుండి వెడల్గొట్టడానికి అనేక ఉద్యమాలను చేసి స్వాతంత్ర సమర పోరాటానికి సారథ్యం వహించి స్వాతంత్రాన్ని సంపాదించడంలో ప్రముఖ పాత్ర వహించిన గాంధీ అహింసా మార్గం ద్వారా స్వరాజ్యాన్ని తీసుకువచ్చారని అసెంబ్లీ కన్వీనర్ సింగంశెట్టి విశ్వనాథ్, బిజెపి మహిళా మోర్చ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వనగొంది విజయలక్ష్మి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుంతకల్ అసెంబ్లీ కన్వీనర్ విశ్వ నాథ్ , బిజెపి మహిళా మోర్చా రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ వనగొంది విజయలక్ష్మి , పట్టణ ప్రధాన కార్యదర్శి వాసం రవిబాబు కృష్ణమూర్తి మైనార్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు ఎంఏ జరాడ్, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు వి. రమేష్, కే. శివ, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## సురభి గోశాలలో 108 మంది భక్తులచే సాముహిక భాగవత సప్తాహ పఠనం



**జగిత్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** రూరల్ మండలం తాటిపెల్లి గ్రామ సురభి గోశాల, ఆవరణలో 108 మంది భక్తులచే సాముహిక భాగవత సప్తాహ పటణం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అనేక ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న వుటూరి అశోక్ బాబు, రమాదేవి దంపతులు 108 మందితో భాగవత సప్తాహ పటణ కార్యక్రమ మహా యజ్ఞం నిర్వహించ తలపెట్టారు. ఆధ్యాత్మిక ప్రవచకులు విషు శర్మ శ్రీకృష్ణ ఆలయంలో శ్రీ కృష్ణ భగవానుని దగ్గర ఉంచి భాగవత గ్రంథాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భాగవత గ్రంథాలను భక్తుల యొక్క తలలపై ఉంచారు. భక్తులు శిరోధార్యంగా భావించి గ్రంథాలను గోశాలలో ఉంచి పారాయణం చేశారు. ఈ పారాయణం ఆదివారం దాకా కొనసాగుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరికీ అల్పాహారం, ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త తవుటు రామచంద్రం, ఊటూరి ఓంకార్, నవత భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## రైలు ప్రయాణికులకు విజ్ఞప్తి

### సిద్దిపేట నుండి సికింద్రాబాద్‌కు తొలి రైలు

### నేడు సాయంత్రం 3గంటలకు గ్రీన్ సిగ్నల్

### జెండా ఊపి ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు



**సికింద్రాబాద్ / సిద్దిపేట అక్టోబర్ 02 (ప్రజామంటలు):** దశాబ్దాల కల నేటితో నిజమైన వేళ సిద్ధిపేట నుండి సికింద్రాబాద్ కు తొలి రైలు నేడు సాయంత్రం 3గంటలకు గ్రీన్ సిగ్నల్, జెండా ఊపి ప్రారంభించనున్న మంత్రి హరీశ్‌రావు దక్షిణ మధ్య రైల్వేపటంపై సిద్ధిపేట రైలు పట్టాలు. నినాదాలు నిజమైన సందర్భం ఇది - మంత్రి హరీశ్‌రావు. సిద్ధిపేట నుండి సికింద్రాబాద్‌కు వెళ్లవలసిన ప్రయాణికులకు విజ్ఞప్తి. మరికొన్ని గంటల్లో రైలు పట్టాల మీదకు రానున్నది అంటూ సిద్ధిపేట రైల్వే స్టేషన్‌లో చారిత్రాత్మక సందర్భం ఆవిష్కృతం కానున్నది.

## ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ని కలిసిన జగిత్యాల జిల్లా బార్ ఆసోసియేషన్ సభ్యులు



**జగిత్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జగిత్యాల జిల్లా కేంద్రంలో జిల్లా కోర్టు కు ప్రభుత్వ తరపున న్యాయవాది పోస్టు మంజూరు చేయాలని మరియు విఆర్‌ఏ భవనం జిల్లా కోర్టుకు అప్పగించాలని, న్యాయవాదులకు ఇళ్ళ స్థలాలు, న్యాయవాద భవనం కోసం నిదులు మంజూరు చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి చీటీ రామ కృష్ణ రావు, కోశాధికారి చంద్ర మోహన్, నరేందర్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## దండేపల్లి లో మహాత్మాగాంధీ జయంతి



**ఎల్కతుర్తి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఎల్కతుర్తి మండలం దండేపల్లి గ్రామంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో గాంధీ జయంతిని ఘనంగా జరుపుకున్నారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ సిద్ధిపేట జిల్లా జనరల్ సెక్రెటరీ. మంద సుమన్ గౌడ్. పప్పుల గంగాధర్, దండేపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు. శనిగరం సందీప్. కట్కూరి శ్రీనివాస్, ఓం ప్రకాష్. గడ్డం మొగిలి, మంద రాజకుమార్, కడారి లింగారావు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన హుస్నాబాద్ ఎమ్మెల్యే సతీష్ కుమార్



**ఎల్కతుర్తి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** మండల కేంద్రంలో హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీష్ కుమార్, హనుమకొండ జిల్లా జడ్పీ ఛైర్మెన్ డాక్టర్ మారేపల్లి సుదీర్ కుమార్, ఎల్కతుర్తి మండలం దామెర గ్రామం నుండి సోమదేవరపల్లి గ్రామం వరకు బిటి రోడ్డు కు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎల్కతుర్తి మండల కేంద్రంలో శ్రీశక్తి మహిళా సంఘం భవనం ప్రారంభోత్సవం అనంతరం సభ్యులతో మాట్లాడుతూ.... మహిళల కోసం బిఆర్ఎస్ పార్టీ శక్తి వంచన లేకుండా కృషి చేస్తుందని మహిళలకు కెసిఆర్ గారు మహిళ సంఘాలకు రుణాలు మంజూరు చేస్తున్నారు అవసరం మేరకు రుణాలు తీసుకొని యధావిధిగా రుణాలు చెల్లిస్తూ సంఘాలను అభివృద్ధి పరచండి ప్రభుత్వ మీకు అండగా ఉంటుంది సంఘ భవనాలకు రెండు గుంటల భూమి ఉంటే 12 లక్షల రూపాయలు మంజూరు చేస్తామని తెలిపారు ముఖ్యమంత్రి గారు మహిళల కోసం కెసిఆర్ కిట్టు కళ్యాణ లక్ష్మి షాది ముబారక్ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. అనంతరం కోతుల నడుమ నుండి వీరనారాయణపూర్ వరకు బీటీ రోడ్డు రీనివల్ పనులకు శంకుస్థాపాన చేశారు అనంతరం దండేపెల్లి గ్రామంలో సీసీ రోడ్డు కు శంకుస్థాపన చేశారు మరియు సూరారం స్టేజ్ నుండి గ్రామం వరకు బిటి రోడ్డు కు శంకుస్థాపన చేశారు. అనంతరం పలువురు మృతుల కుటుంబ సభ్యులను పరామర్శించారు మరియు గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్ అందజేశారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల స్వప్న సింగిల్ విండో చైర్మన్ శ్రీపతి రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ తంగెడ నగేష్, బిఆర్ఎస్ మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బూరుగుల రామారావు, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు కడారి రాజు, రైల్వే బోర్డు సభ్యులు యేల్తూరి స్వామి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు పోరెడ్డి రవీందర్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మన్ శేషగిరి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తంగెడ మహేందర్, రాష్ట్ర నాయకులు గొల్లె మహేందర్, బిఆర్ఎస్వి నియోజకవర్గ ఉపాధ్యక్షులు గోడిశాల వినయ్ గౌడ్, మండల యూత్ కన్వీనర్ మహిపాల్ రెడ్డి, సోషల్ మీడియా అధ్యక్షులు గుండెటి సతీష్, జాగృతి మండల అధ్యక్షులు విక్రమ్ గౌడ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు శంకర్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మదర్ ప్రధాన కార్యదర్శి తిరుపతిరెడ్డి, కార్యదర్శి జడ్సన్, వోడీతల యువసేన అధ్యక్షులు చిట్టి గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా సర్పంచులు, మహిళా ఎంపిటిసిలు, వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు పిట్టల మహేందర్, గుండా ప్రతాప్ రెడ్డి, సమ్మయ్య, వెంకటేష్ యాదవ్, శ్రీనివాస్ రాజు, సంపత్ రావు, శివాజీ, శ్రీనివాస్ రెడ్డి, కమ్రుద్దీన్, ప్రేమ్ సాగర్ రావు, రాజేశ్వరరావు, రవీందర్ రెడ్డి, వెంకన్న, చంద్రమౌళి, సూరయ్య, సాంబ మూర్తి, సతీష్, దేవేందర్రావు, ప్రతాప్, నాగేశ్వర్, యూత్ నాయకులు శ్రీకాంత్ యాదవ్, ఈరా కమలాకర్, సాంబ రాజు కృష్ణ, సాయి, నవీన్, కార్తీక్, రంజిత్, అనిల్, నరేష్, ఆర్కె ప్రహ్లాద్, శ్రవణ్, ప్రవీణ్, సురేష్, యాదవ్, భాస్కర్, శివ, రవీందర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంఎల్సీ కౌశిక్ రెడ్డి



**జమ్మికుంట అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జమ్మికుంట పట్టణంలో మూడు కోట్ల20 లక్షలతో పలు అభివృద్ధి శంకుస్థాపనల కార్యక్రమంలో పాల్గొన్న గౌరవ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ మరియు హుజరాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పాడి కౌశిక్ రెడ్డి రజక సంఘం కు 50 లక్షలు, రిటైర్డ్ ఎంప్లాయిస్‌కు 15 లక్షలు, గుమస్తా సంఘం కు10 లక్షలు, హనుమాన్ టెంపుల్ డెవలప్మెం ట్ కు 25 లక్షలు, ఆటో ట్రాలీ యూనియన్ కు రెండు గుంటల ల్యాండ్ 10 లక్షలు, మార్బుల్ అండ్ గ్రానైట్ అసోసియేషన్ రెండు గుంటల ల్యాండ్ 10 లక్షలు, ఫెర్టిలైజర్ షాప్ సంఘం రెండు గుంటల ల్యాండ్ 10 లక్షలు, ఫోటోగ్రాఫర్ అసోసియే షన్ రెండు గుంటల ల్యాండ్ మరియు 10 లక్షలు, తాపీ కార్మిక సంఘం 10 లక్షలు, బీడీ వర్కర్ సంగంకు 10 లక్షలు, పూసవేర్ల సంఘంకు 10 లక్షలు, టూవీలర్ మెకానిక్ సంఘంకు 10 లక్షలు, పెయింటర్ అసోసియేషన్ కు 10 లక్షలు, బిరన్న టెంపుల్ కు 15 లక్షలు, హమాలీ సంఘం కు 15 లక్షలు, యూత్ కమ్యూనిటీ హాల్ 10 లక్షలు, విశ్వబ్రాహ్మణ సంఘంకు 20 లక్షలు, మేదరి సంఘం కు 15 లక్షలు, అంగన్వాడీ బిల్డింగ్ కు 10 లక్షలు, గౌడ సంఘంకు 15 లక్షలు, మైనారిటీస్ హాల్ కు 10 లక్షలు, ఆబాది అంగన్వాడి సెంటర్ బిల్డింగ్ కు 10 లక్షలు, కన్స్యూమర్ ఫోరం అండ్ డిస్ట్రిబ్యూటర్స్ 2 గుంటల ల్యాండ్ మరియు 10 లక్షలు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కలపల్లి రాజేశ్వరరావు వైస్ చైర్మన్ స్వప్న కోటి, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, జమ్మికుంట మండల తాహసిల్దారు రజని, అన్ని వార్డుల కౌన్సిలర్లు, టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాడీ ఫ్రీజర్‌లు

### ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, డాక్టర్ సంజయ్



**మల్లాపూర్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** ప్రముఖ వ్యాపారవేత్త మల్లాపూర్ వాస్తవ్యులు ముద్దం ప్రసాద్ గౌడ్ కొన్ని సంవత్సరాలుగా మెట్ పల్లి పట్టణంలో స్థిరపడి అక్కడే ఉంటూ మల్లాపూర్ మండల కేంద్రంపై ఉన్న మమకారంతో స్వర్గీయులు వారి అన్నలు ముద్దం శ్రీనివాస్ గౌడ్, సూర్య ప్రకాష్ గౌడ్ జ్ఞాపకార్థం రెండు బాడీ ఫ్రిజర్లను మల్లాపూర్ లయన్స్ క్లబ్ వారికి అందజేశారు. మల్లాపూర్ లయన్స్ క్లబ్ వారికి ఇచ్చిన రెండు బాడీ ఫ్రిజర్లను సోమవారం రోజున రాఘవపేట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కోరుట్ల ఎమ్మెల్యే అభివృద్ధి ప్రదాత విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ చేతుల మీదుగా వాటిని ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు మాట్లాడుతూ మల్లాపూర్ లయన్స్ క్లబ్ వారు ఇప్పటికీ మండల కేంద్రంతోపాటు ఆయా గ్రామాలకు చెందిన 1400 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించారు. ఇంతటి మహాకార్యం లయన్స్ క్లబ్ వారు చేపడుతున్నందుకు వారికి శుభాకాంక్షలు తెలిపారు. వారి అన్నల జ్ఞాపకార్థం చిరస్థాయిగా ఉండాలని బాడీ ఫ్రీజర్లు అందజేసిన ముద్దం ప్రసాద్ గౌడ్ ను ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు, డాక్టర్ సంజయ్ అభినందించారు. అనంతరం లయన్స్ క్లబ్ అధ్యక్షులు కనుక సంజీవ్ మాట్లాడుతూ అడగగానే రెండు బాడీ ఫ్రిజర్లను రెండు నెలల్లో అందజేసినందుకు ప్రసాద్ గౌడ్ కు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, వైస్ ఎంపీపీ నాగేష్, పార్టీ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, లయన్స్ క్లబ్ రీజినల్ సెక్రటరీ రుద్ర రాంప్రసాద్, జైపాల్ రెడ్డి, తోట రాజరెడ్డి, పిఆర్వో ముత్యాల రమేష్, సభ్యులు మోర సతీష్, ధనుష్, ముద్దం శరత్ గౌడ్, కాటి పెల్లి ఆదిరెడ్డి, దేవా మల్లయ్య కోట రామిరెడ్డి, చంద్ర ప్రకాష్ గౌడ్, పెరుమండ్ల రాజేందర్ గౌడ్,బద్దెనపల్లి ప్రేమ్,కృతమ్ జీవన్ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, అధికారులు ,నాయకులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ఉద్యమాల సారధి "భారత కమ్యూనిస్టు పార్టీ"ని ఆదరించండి

### సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి



**ఎల్కతుర్తి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** అక్టోబర్ 2 న ఎల్కతుర్తి మండలం సిపిఐ కౌన్సిల్ సమావేశానికి కామర వెంకటరమణ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి హాజరై మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి దశాబ్దాలు గడుస్తున్నా పేదవానికి ధనికునికి, మధ్య తారతమ్యం నిరంతరం పెరిగిపోతుంది. ప్రజల సంక్షేమం మరిచి పెట్టుబడిదారులకు రాయితుల పేరుమీద వేల కోట్ల రూపాయలు దారా దత్తం వ్యక్తం చేస్తున్నారు. సుమారు 40 కోట్ల మంది. దారిద్య దిగువ రేఖకు మరింత పేదవారుగా నివసించు రెండు పూటల భోజనం చేయలేని పరిస్థితి విద్యా, వైద్యం అందక మధ్యలోనే చను తను చాలిస్తున్నారు... భారత రాజ్యాంగంలో పేర్కొన్న విధంగా జీవించే హక్కుగా పేదవారికి ఇళ్ల స్థలాలు ..ఇండ్లు.. కోడు..గుడ్డు. ఉపాధి అవకాశాలు అందించాలని అనేక పోరాటాలు భారత కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఉద్యమాలు చేస్తున్న పాలక పార్టీలు కేంద్రం లో. రాష్ట్రంలో.. కేవలం పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తూ వేల కోట్ల రూపాయలు రైతుల పేరు మీద ఇవ్వడం శోచనీయమని ప్రజల సంక్షేమం. మరిచిందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు. ఇస్తామని చెప్పి ఉన్న ఉద్యోగాలను పీకి వేసిన చరిత్ర బిజెపిని ఐదు లక్షల పరిశ్రమ సుమారు మూతపడ్డాయని కోట్లాదిమంది ప్రజలు వీధిన పడ్డారని.. నల్లధనాన్ని తీసుకువచ్చి ప్రతి పౌరునికి 15 లక్షల రూపాయలు అకౌంట్లో వేస్తానని అతిలేదు గతి లేదు ఇప్పటికి ఆదరణ వ్యక్తం చేశారు. దేశంలో దళితులపై గిరిజలపై ఆదివాసులపై ముస్లింలపై దాడులు కొనసాగుతున్న బిజెపి ప్రభుత్వం రక్షణ కల్పించడంలో పూర్తిగా వైఫల్యం చెందిందని.. సిపిఐ. మాజీ పార్లమెంట్ సభ్యులు.. గీతా ముఖర్జీ గారు అనేక దశాబ్దలపాటు మహిళా రిజర్వేషన్ బిల్లు కావాలని దేశవ్యాప్తంగా తిరిగి అన్ని రాజకీయాల పార్టీలను వినతి పత్రాలు ఇచ్చి పోరాడిన వీర వనిత అని. రిజర్వేషన్ బిల్లు గీతా ముఖర్జీ కృషి అభినందనీయమని పేర్కొన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేదల ఇండ్లస్థలాలు.. ఇండ్లు కట్టిస్తామని చెప్పి లక్షలాదిమంది రాష్ట్రవ్యాప్తంగా మీ సేవ హాలో తమ మీ పేరు నమోదు చేసుకుని మరొకపక్క అధికారులకు ప్రజా ప్రజలకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా పూర్తిగా ఈ రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని పేదవానికి ఇళ్ల స్థలాలు ఇండ్లు కట్టించేంతవరకు సిపిఐ పార్టీ పోరాటం చేస్తుందని వరలక్ష్మి పథకం కింద ఐదు లక్షల రూపాయలు చెల్లించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ మండల కార్యదర్శి ఊట్కూరు రాములు జిల్లా కౌన్సిల్ సభ్యుల మరి శ్రీనివాస్, శనగరపు రాజ్ కుమార్, గడ్డం రాజనర్సు, మద్రి విజయ్, అశోక్ రావు, అరపల్లి చంద్రమౌళి, కంచర సదానందం, గడ్డం లలిత, తిరుమల, మోహన్ రెడ్డి,మనోహర్ రావు, తిరుపతి తదితరులు పాల్గొన్నట్లు సిపిఐ మండల కార్యదర్శి ఎల్కతుర్తి, ఉట్కూరు రాములు తెలిపారు.

## మహాత్మాగాంధీ, లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు



**గొల్లపల్లి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండలం మల్లన్నపెట గ్రామంలో బీజేపీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో గాంధీ జయంతి మరియు లాల్ బహుదూర్ శాస్త్రి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించర్ ఈ కార్యక్రమానికి ముఖయఅతిథిగా బీజేపీ మండల అధ్యక్షుడు కట్ట మహేష్ మాట్లాడుతూ గాంధీ గ్రామ స్వరాజ్య స్థాపన కోసం కృషి చేశారన్నారు వారి ఆశయాలను దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గాంధీజీ కళలను సాకారం చేయడం కోసం పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే ప్రజలు బాగుంటారని ప్రజలు బాగుంటే నే దేశం సుబింక్షంగా ఉంటుందని గాంధీ జయంతి పురసకరించుకుని స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని చేపట్టారు స్వచ్ఛ భారత్ అంటే పరిసరాల పరిశుభ్రతనే కాకుండా దేశంలో ఎలాంటి అవినీతి పాలన లేకుండా స్వాతంత్ర్య ఫలితాలు అట్టడుగున ఉన్నవారికి అందినప్పుడే స్వచ్ఛ భారత్ కార్యక్రమానికి సార్థకత చేకరుతుందనీ అన్నారు ప్రధానమంత్రి హెూదాలో ఉన్న కూడా ఒక సాధారణ జీవితాన్ని గడిపిన లాల్ బహుదూర్ శాస్త్రి గారి జీవితం నేటి రాజకీయ నాయకులు జీవితానికి ఆదర్శం అని అన్నారు దేశం దేశ ప్రజలు బాగుండాలంటే దేశంలోని రైతులు దేశాన్ని రక్షించే సైనికులు ఎంతో అవసరమని భావించి జై జవాన్ జై కిసాన్ అని పిలుపునిచ్చిన వారి జీవితం ఆదర్శప్రాయం అని అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల ఉపాధ్యక్షులు భీమా మహేష్ ఐటీ సెల్ కో కన్వీనర్ సిద్దు బండారి నరేష్ గౌడ్ దాసరి మల్లయ్య మొరపెల్లి బాలయ్య లక్ష్మణ్, ప్రేమ్ శివాజీ, వినోద్, లచ్చన్న, పొన్నం మల్లేష్, కళ్లెం మల్లేష్, బొల్లిరాజు, విష్ణు , మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మగాంధీ జయంతి వేడుకలు



**జమ్మికుంట అక్టోబర్ 02 (ప్రజామంటలు):** మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జమ్మికుంట పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కసుబోజుల వెంకన్న మరియు జమ్మికుంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు గార్ల ఆద్వర్యంలో స్థానిక జమ్మి కుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. దేశ స్వాతంత్ర్యానికి అహర్నిశలు కృషి చేసిన గాంధీజీ సత్యం, అహింస, శాంతి ఉత్తమ మార్గాలను దృఢంగా నమ్మి ఆచరించిన మహనీయుడని గాంధీజీ జాతిపితగా మహాత్ముడుగా శాశ్వతంగా భారతీయుల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిన మహనీయుడిని కొనియాడారు. ఈ సందర్భంగా భారతదేశంలో నీ మానవాళి మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గాంధీజీ అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పందిళ్ళ శంకర్,పోతుల శ్రీనివాస్, చిలువేరు రాజమౌళి, గొట్టే ప్రభుదాస్, గుర్రపు మురళి,చెంచల శ్రీనివాస్, వెనిశెట్టి ప్రకాష్, కొత్తూరి సాగర్,రాచపెల్లి రమేష్,ఉప్పుల సాంబశిరెడ్డి, మొలుగూరి సమ్మయ్య,గుల్లీ సమ్మయ్య, ఉయ్యాల సతీష్, ఎండి . చాంద్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల జర్నలిస్ట్ లు కలెక్టర్‌కు తమ డిమాండ్ల వినతి



**జగిత్యాల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జాతీయ కార్యనిర్వాహక కమిటీ (ఎన్ ఈసీ) బీహార్ రాజధాని పాట్నాలో ఆగష్టు లో నిర్వహించిన సమావేశంలో భాగంగా ప్రముఖ పాత్రికేయుడు, సంపాదకులు, జాతిపిత మహాత్మా గాంధీ జయంతి (అక్టోబర్-02) ను పురస్కరించుకొని, జర్నలిస్టుల డిమాండ్స్ డే గా పాటించాలని దేశవ్యాప్త పిలుపులో భాగంగా ఈ రోజు కింద పేర్కొన్న సమస్యలు, డిమాండ్లు పరిష్కరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు జిల్లా కలెక్టర్ ద్వారా వినతిపత్రాన్ని జగిత్యాల పాత్రికేయులు సమర్పించారు. ఇందులో, మీడియా మరియు మీడియా వ్యక్తుల కోసం భద్రతా చట్టం అమలు చేయాలని, దేశంలోని మీడియా అంటే ప్రింట్, ఎలక్ట్రానిక్ మరియు డిజిటల్ మీడియాలోకి తర్వాత డిజిటల్ మీడియా ప్రవేశంతో మీడియా మార్పులకు గురైందని, ఈ నేపథ్యంలో మీడియా కొత్త సంస్కరణల పరిధి, పనితీరు, చట్టాల అమలు, మీడియా కౌన్సిల్ను ఏర్పాటు చేయడం వంటి అంశాలతో సహా, వివిధ అంశాలపై మీడియా కమిషన్ ఏకాభిప్రాయాన్ని రూపొందించాల్సి ఉందని, ప్రస్తుతం ఉన్న ప్రెస్ కౌన్సిల్ ప్రింట్ మీడియాకు మాత్రమే వర్తిస్తుందని దీన్ని మార్చాలని కోరారు.

## చంద్రబాబు అరెస్ట్‌కు నిరసనగా టీడీపీ శ్రేణుల నిరాహారదీక్ష

**సికింద్రాబాద్ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** టీడీపీ అధినేత, మాజీ సీఎం చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ ను నిరసిస్తూ గాంధీ జయంతి రోజు సోమవారం సికింద్రాబాద్ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వల్లారపు శ్రీనివాస్ పార్టీ నాయకులతో కలసి బౌద్ధనగర్ ఆయన నివాసంలో నిరాహారదీక్ష చేపట్టారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి , పోలిట్ బ్యూరో సభ్యులు అరవింద్ కుమార్ గౌడ్ , మాజీ ఎమ్మెల్యే టీడీపీ స్టేట్ వైస్ ప్రెసిడెంట్ కాట్రగడ్డ ప్రసూన దీక్ష శిభిరాన్ని సందర్శించి, వారికి సంఘీభావం తెలిపారు. దీక్ష చేపట్టిన నాయకులకు సాయంత్రం నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజాదరణ ను ఓర్వలేని ఏపీ సీఎం జగన్ పేదల పక్షపాతి చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్ట్ చేయించడం అన్యాయమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజల ఆగ్రహ జ్వాలల్లో జగన్ ప్రభుత్వం చిత్తుగా ఓడిపోనుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు విజయ్ కుమార్, కృష్ణ, వినోద్, శ్రీనివాస్, రాజశేఖర్, కట్ట రాములు, వెంకటస్వామి, మురళీ కృష్ణ, విజయ్, మురళీ, శశిరేఖ, చిరంజీవి, చంద్రమోహన్, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం

### ఆసరా ఫించన్ ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు





**కోరుట్ల అక్టోబర్ 02 (ప్రజామంటలు):** కోరుట్ల పట్టణం లోని పోతని భూమయ్య గార్డెన్ లో ఏర్పాటు చేసిన ఆసరా ఫించన్ ల పంపిణీ కార్యక్రమం సమావేశంలో డా. సంజయ్ కుమార్ మాట్లాడుతూ..... కోరుట్ల లో ఎండ కాలం వస్తే.....మంచి నీటి గోస,మంచి నీటి టాంకర్ కావాలి, ప్రస్తుతం కోరుట్ల లో గుట్ట మీద కూడా నీరు దొరకడం కేసిఆర్ ఘనత , కరోనా సమయం లో కూడా మా ఇల్లు గడిచఇంది అంటే కెసిఆర్ ఇచే ఫించన్ వల్లే అని, కెసిఆర్ రాక ముందు బీడీ కార్మికుల కష్టాలు చెప్పలేనివి, కెసిఆర్ వచ్చాక ప్రతి ఒక్కరికీ వెయ్యి రూపాయల ఫించన్, 2018 లో 2016 ఫించన్ ఇచ్చాడు. ఎంత మంది ఆడ పిల్లలు ఉన్నా ప్రతీ ఒక్కరికీ కళ్యాణ లక్ష్మీ 1,00,016 ఇస్తున్నారు. కెసిఆర్ రాక ముందు కరెంట్ కు ఇబ్బంది ఉ ండేదని కెసిఆర్ వచ్చాక 24 గంటల కరెంటు , ఒక్కో విద్యార్థికి 1,05,000 కర్చు తో విద్యా, ఇల్లు పెళ్లి రెండు కూడా కేసిఆర్ వల్లే సాధ్యం. 2019 లో ఎంపీ ధర్మపురి అరవింద్ ని గెలిపించి మోసపోయారు. మళ్ళీ అలాంటి పరిస్థితి తెచ్చుకో వద్దని, ఇల్లు లేని నిరు పేదలకు గృహాల మంజూరు, కోరుట్ల ప్రాంతం లో వరదల కారణంగా నష్టపోతున్న ప్రాంతంలో శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా అని తెలిపారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ.... ప్రస్తుతం కోరుట్ల లో వంద పడకల ఆసుపత్రి త్వరలో ప్రారంభిస్తున్నా మని, ఈ హాస్పిటల్ లో ప్రతీ ఒక్క డాక్టర్ అందుబాటులో ఉంటారని, తన కుమారుడు సంజయ్ నియోజక వర్గ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉ ంటూ వైద్యం అందిస్తారని తెలిపారు. యువతకు పరిశ్రమల ఏర్పాటుకు సహకరిస్తామని, 15 సంలు టీడిపి పరిపాలించింది అని, మేము గత తొమ్మిదేళ్లుగా పాలిస్తున్న తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి సాధించిన ఘనత బీ ఆర్ ఎస్ ప్రభుత్వానిది అని పేర్కొన్నారు. కోరుట్ల నియోజక వర్గంలో 72 వేల మంది కి ఫించన్ ఇస్తున్నామని , 24 గం.ల కరెంట్ అవసరం లేదు,మూడు గంటలు సరిపోతుందని అన్నారు.స్థలం ఉన్న ప్రతి వారికి గృహ లక్ష్మీ పథకం ద్వారా గృహ నిర్మాణం నకు సహకరిస్తామని, ఇప్పడి వరకు 600 గృహ లక్ష్మీ పథకం అమలు చేశామని తెలిపారు. మహిళ లకు దసరా పండుగ కనుకగా నూతన ఫించన్ లు మంజూరు చేస్తామని అన్నారుబీడీ కార్మికుల మహిళ లకు దసరా పండుగ కనుకగా నూతన ఫించన్ లు మంజూరు చేస్తామన్నారు. కుల మతాలకతీ తంగా జీవించాలని కోరారు. కరోనా సమయం లో డా. సంజయ్ స్వంత ఖర్చుతో ఆక్సీజన్, వాక్సిన్ లు అందించా రని, వరద బాధితులకు శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తా అని పేర్కొన్నారు. తండ్రి కి తగ్గ తనయడిగా తన కుమారుడు సంజయ్ కుమార్ పేరు తెచ్చు కుంటాడని ఆశించాడు.కావున పెద్ద మనసుతో సంజయ్ కు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమం లో బీఆర్ ఎస్ నాయకులు లబ్ది దారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పాత్రికేయుల హక్కుల్ని పరిరక్షించాలి

### జువ్వాడి కృష్ణారావు డిమాండ్



**మెట్ పల్లి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** తమ హక్కుల పరిరక్షణ కోసం పత్రిక విలేకరులు ధర్నాలు చేసే పరిస్థితి తెలంగాణలో రావడం దురదృష్టకరమని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జువాడి కృష్ణారావు అన్నారు. తమపై జరుగుతున్న దాడుల నుంచి రక్షణ కల్పించాలని పత్రికా విలేకరులు మెట్ పల్లి లో చేస్తున్న దీక్ష కు మద్దత్తు గా పాల్గొని ప్రసంగిస్తున్న కృష్ణరావు తెలంగాణా రాష్ట్రము లో బిఆర్ఎస్ దుర్మార్గ అసమర్థ పాలనకు ఇది నిదర్శనం అన్నారు. ఈ సందర్భంగా పత్రికా విలేకరులకు తమ సంపూర్ణ మద్దత్తు తెలిపారు.

## జెడ్పి హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



**గొల్లపల్లి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** జెడ్పి హైస్కూల్, గొల్లపల్లి 1999-2000 పదవ తరగతి పూర్వ విద్యార్థుల అపూర్వ ఆత్మీయ సమ్మేళనం గొల్లపల్లి మండల కేంద్రంలో ఆదివారం అంగరంగ వైభోగంగా నిర్వహించుకున్నారు. దాదాపు 23 సంవత్సరాల తరువాత 40 మంది బాలురు 20 మంది బాలికలు కలుసుకొని అప్పటి విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఆనాటి మధురమైన జ్ఞాపకాలను నెమరువేసుకొని చాలా సంతోషం గా నిర్వహించుకోవడం జరిగింది తిరిగి విద్యార్థులలాగా మారి అప్పటి తీపి గుర్తులను జ్ఞాపకము చేసుకొని ఇప్పుడు ఎవరెవరు ఏ స్థాయిలో ఉన్నారో పరిచయ వేదిక నిర్వహిం చుకోవడం జరిగింది. అదే విదంగా ఆర్థికంగా కుటుంబ పరిస్థితి బాగలేని వారికి అందరు కలిసి ఆర్థిక సహాయం చేశారు. 25 సంవత్సరాల తరువాత సిల్వర్ జూబ్లీ సమావేశంలో అందరు తప్పనిసరిగా ఇదే స్థాయిలో కలవాలని తుది తీర్మానం చేయడం జరిగింది.

# చంద్రబాబుకు మద్దతుగా గొల్లపల్లిలో సంఘీబావ దీక్ష

### పాల్గొన్న ఓరగంటి భార్గవరామ్



**గొల్లపల్లి అక్టోబర్ 02 (ప్రజామంటలు):** గొల్లపల్లి మండల కేంద్రములో రాజమండ్రి, జైల్లో తనపై తప్పుడు, కేసులు పెట్టినందులకు గాంధీ జయంతిని పురస్కరించుకోని ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రి జగన్ రెడ్డి, నిరంకుశ పాలన విధానాలను నిరసిస్తూ మాజీ ముఖ్య మంత్రి నారా చంద్ర బాబు నాయుడు నిరాహార దీక్ష చేస్తున్నందులకు, మద్దతుగా, మేము సైతం 'సత్యమేవ జయతే' దీక్షలు చేస్తున్న గొల్లపల్లి తమ్ముండ్లు. ఒక దోపిడిదారు అభివృద్ధి నిరోధకుడు ఒక సైకో ఆంధ్రప్రదేశ్ విద్వంస విరోది. జగన్ మోహన్ రెడ్డి కక్ష్య సాధింపు చర్యలతో అభివృద్ధి ప్రదాత నిత్యము ఉమ్మడి ఆంధ్ర ప్రదేసును, ప్రపంచ స్థాయిలో నిలబెట్టడనికి కృషీ చేసిన యువతకు ఐ.టి. ఉద్యోగాలను సృష్టించి కల్పించిన జాతీయ నేత నారా చంద్రబాబు నాయుడు ను ఎలాంటి ఆధారలు లేకుండా కేవలము కక్ష్యసాధింపు చర్యల తోనీ అరెస్ట్ చేయడము దేశనికే అవమానకరము. నారా లోకేశ్ యువగళం జైత్రయాత్ర ఉవ్వేత్తున ఎగసి పడుతున్నందున జనదారనను తట్టుకో లేక జగన్ రెడ్డి అట్టి కార్య క్రమన్ని చూసి భయపడి. నారా లోకేస్ మీద కుట్రకేసులు పెట్టడము ఇది పక్క రాజకీయ ప్రేరేపితమైన కేసు అని తెలి పోతుంది. ఆంధ్ర ప్రదేశ్ ను అల్లకల్లోలముచేస్తున్న జగన్ రెడ్డి ప్రభుత్వాని రద్దు చేసి రాష్ట్ర పతి పాలన పెట్టాలని డిమాండ్ చేస్తున్నము అవినీతి పరుడు లక్ష కోట్లు దోచిన దొంగను బెయిల్ రద్దు చేసి జైలుకు పంపాలి! ప్రధాని నరేంద్ర మోడీ మరియు కేంద్ర హెూమ్ మంత్రి అమీషా మరియు సీఎం కెసిఆర్ ఏపిబ సీఎం జగన్ మోహన్ రెడ్డి తో కుమ్మక్కు అయ్యి ఎలాంటి ఆధారాలు లేని స్కిల్ డెవలప్మెంట్ లో అవినీతి జరిగింది అనీ కుట్ర చేసి చంద్ర బాబు నాయుడు ని కేసులో యిరికించినారు. చంద్ర బాబు నాయుడు జాతీయ రాజకీయాల్లో ఏనాటికైన చక్రం తింపుతారు అనే ఉద్దేశము తో చంద్ర బాబు నాయుడు వలన తనకు ప్రమాదం అన్ని భావించిన మోడీ కుట్రకేసులో యిరికించినారు హిందు యిజనికి బ్రాండ్ అంబాసిడర్ అనీ చెప్పుకునే ప్రధాని ఏపి ముఖ్య మంత్రి ఒక్క అన్య మతస్థుడు అయినా జగన్ మోహన్ రెడ్డికి మద్దాతు ఇస్తు 36 కేసులలో బెయిల్ మీధ ఉన్నా వ్యక్తిని జైలుకి పంపకుండా ఒక్క అవినీతి పరుడిని వెనుక వేసుకాస్తున్న ప్రధాని ఎలాంటి అవినీతికి పాల్పడని చంద్రా బాబు నాయుడు ని కావాలని కుట్ర కేసులలో యిరికించి సంతోషిస్తున్నారు.మోడి మీరు ఏళ్ళకాల%శీ% ప్రధాన మంత్రి హెూదాలో ఉండరు కదా. మీరు పదవి నుండి దిగిపోయిన తరువాత మరో పార్టీ వ్యక్తి ప్రధాన మంత్రి అయితే మీ పై కూడా కక్ష సాధింపు చర్యలకు పాల్పడే అవకాశం ఉంటుంది కదా, మీరు ఎందుకు అవినీతి పరులని ప్రోత్సహిస్తున్నారు. తక్షణమే ఏ.పి. ముఖ్య మంత్రి పైన ఉన్న కేసులను త్వరగా విచారణ జరిపించి ఆయన అవినీతి పరుడని తేలితే జైలుకు పంపాలి మీకు మద్దతు ఇ స్తున్నాడు అనే కారణం చేత మీరు సిబిఐ విచారణ జరపకుండా ఏపి సీఎం పూర్తిగా సహకరిస్తున్నారు అనీ తెలుగు ప్రజలు పూర్తిగా నమ్ముతున్నారు. చంద్ర బాబు పై పిచ్చికూతలు కుసిన కేటిఆర్ , ఓ, వై,సి, దేశపతి శ్రీనివాస్ వ్యాఖ్యలను తీవ్రముగా ఖండిస్తున్నము. కేటిఆర్ తెలంగాణ ఇంత అభివృద్ధి చెందిదంటే అది చంద్రబాబు చలవే అని తెలుసుకో ఇప్పుడు హైదరబాద్ కు వివిధ కంపేనిలు వస్తున్నయంటే ఆయన కృషి ఫలితమే, తెలంగాణ వచ్చిన తర్వాత మీరు చేసిన అభివృద్ధి శూన్యము, హైదరాబాద్ లోకి వస్తున్న కంపేనిలు మీరు చేసిన కృషి ఏమి లేదు. మా ప్రభుత్వ సలువ వలే కంపెనీలు హైదరాబాద్ వస్తున్నాయని గొప్పలు చెప్పుకోవాడము అది మీరు చేల్లని రూపాయ బిళ్ళలు. కేటిఆర్ తెలంగాణలో టిడిపి ఉనికి లేదనడము విడ్డురముగా ఉంది తెలుగు దేశం పార్టీ. పుట్టిందే తెలంగాణలో అని చరిత్ర తెలుసుకో. కేటిఆర్ వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో ప్రభుత్వ ఏర్పాటు లో తెలుగుదేశము పార్టీయే కీలకము కాబోతుంది, మీ దోస్తు జగన్ రెడ్డికి మంచిగా, సహకరించండి. మీరు చరిత్ర హీణులుగా మిగిలిపోక తప్పదు. దేశపతి శ్రీని వాస్ చంద్రబాబు పై నీవు చేసిన వ్యాఖ్యలు కరెక్ట్ కావు. చంద్ర బాబు నాయుడు, రాజమండ్రి జైలులో రెస్ట్ తీసుకొంటున్నాడని ఓ. వై.సి. హేళనగా మట్లాడారు. కిరణ్ కుమార్ రెడ్డి సిఎం గా ఉన్నప్పుడు నీవు, నీ తమ్ముడు మీరు చేసిన మత పరమైన వ్యాఖ్యలకు, మిమ్ములను జైల్లో పెట్టిన పృుడు మీరు జైల్లో రెస్ట్ తీసుకున్నరా? ఓ.వై.సి. ఇతరుల గురించి మాట్లాడేముందు మీ చరిత్ర చూసుకోవాలి. ఈ కార్యక్రమంలో ఓరగంటి భార్గవరామ్, బీసీ సెల్ ప్రెసిడెంట్ ఉట్కూరి సుధాకర్ రెడ్డి, సాంబారి సంతోష్, కందుకూరి తిరుపతి. కస్తూరి రాజిరెడ్డి సాన రాములు, సాన స్వామి, ముధాం లక్ష్మి రాజం, సింగారపు కొంరయ్య యాదవ్, మాస్టర్, ఓరగంటి హరిరాజ్ పాల్గొన్నారు.

## మీడియా రక్షణ చట్టాలు తీసుకురావడంలో విఫలం

**జనగామ అక్టోబర్ 02 (ప్రజామంటలు):** ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ ( ఐజేయు) ఇచ్చిన దేశవ్యాప్త ఆందోళన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు జనగామ జిల్లా ఐజేయు జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి ఆధ్వర్యంలో గాంధీ జయంతి సందర్భంగా జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి, నివాళులు అర్పించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇర్రి మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో మీడియా వ్యవస్థకి రక్షణ లేకుండా పోతుందని ప్రభుత్వాలు ఎన్నో మారినా కూడా మీడియా రక్షణ చట్టాలు తీసుకురావడంలో విఫలం చెందారని ఇప్పటికైనా ప్రభుత్వాలు మేల్కొని మీడియా రక్షణ చట్టాలను అమలుపరిచే విధంగా జీవోను తయారుచేసి మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని దీంతోపాటు కలిగిన జర్నలిస్టులందరికీ కూడా రైల్వే పాసులను పునరుద్ధరించాలని, దేశంలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన ఆందోళన కార్యక్రమాలు చేపట్టి జర్నలిస్టుల డిమాండ్లను నెరవేర్చుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సురిగెల బిక్షపతి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ హింగె మాధవరావు,కోశాదికారి ఓరుగంటి సంతోష్, టెంజు జిల్లా అధ్యక్షులు కెమిడి ఉపేందర్, సీనియర్ నాయకులు అశోక్, కొత్తపల్లి కిరణ్,వంగ శ్రీకాంత్ రెడ్డి సద్దనపు భాస్కర్,ఉప్పులంచి నరేందర్, ఉపేందర్, శ్రీకాంత్, రాణా ప్రతాప్, జైపాల్ రెడ్డి, భాస్కర్, ఆశిష్, రవీందర్, మణి కుమార్, రాజు, కృష్ణ, గోవర్ధన్ వేణుగోపాల్, కిరణ్, రచ్చ మోహన్ తదితరులు పాల్గొన్నారు.



PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE. EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL 2021/81092, PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com